## నెట్టికంటి స్వామికి ప్రాకారోత్సవం



గుంతకల్లు, నవంబరు26(ఆంధ్రజ్యోతి): కార్తీక మాస చివరి మంగళవారం కసాపురంలోని నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారి ప్రాకారోత్సవాన్ని కన్నుల పండువ గా నిర్వహించారు. స్వామివారి మూల విరాట్టుకు అభిషేకాలు, ప్రత్యేకాలంకారాలు చేశారు. రాత్రి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పుష్ప, ఆభరణాలతో అలంకరించి పల్లకీలో ప్రాకారోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

## ఆట్లాడించేవారేరీ?

- స్కూళ్లలో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత
- కుంటుపడుతున్న వ్యాయామ విద్య
- క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు
- ఉమ్మడి జిల్లాకు మంజూరైన పోస్టులు 544, వర్కింగ్ పోస్టులు 400
- గత ప్రభుత్వంలో ఒక్కటీ భర్తీ చేయని వైనం



6

## కామెడీ వీరా..!

- కామెడీ షాపు పేరుతో యూట్యూబ్ చానల్
- నెటిజన్ల ఆదరణ పొందుతున్న ఆటోడ్రైవర్ వీరా

6



ఆటో నడుపుతున్న వీరా

## కనిపించని జోష్..!

- మందకొడిగా టీడీపీ సభ్యత్వ నమోదు
- లక్ష్యానికి ఆమడదూరం
- నెలరోజులు గడుస్తున్నా అంతంతే
- ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకూ 5.5 లక్షలే..
- అత్యధికంగా కళ్యాణదుర్గంలో 77,670..
- అత్యల్పంగా తాడిపత్రిలో 11,887 సభ్యత్వాలు

7



### రాజ్యాంగం

## ఒక పవిత్ర గ్రంథం

**- కలెక్టర్ వినోద్‌కుమార్**



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

అనంతపురం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం అని, భారతదేశంలో పుట్టడం ఎంతో పుణ్యమని కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇతర దేశాల్లో వివిధ ఆంక్షలు ఉంటాయి కానీ మనదేశంలో అలా కాదన్నారు. అందుకే మనమంతా ఎంతో స్వేచ్ఛ, ఆనందంగా ఉన్నామన్నారు. దానికి కారణం మన భారత రాజ్యాగం అన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ మలోల, డీపీఎం ఆనంద్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్ పాల్గొన్నారు.

### రాజ్యాంగ ప్రాధాన్యం

## అందరూ తెలుసుకోవాలి

**- జిల్లా న్యాయాధికారి శ్రీనివాస్**

అనంతపురం క్రైం, నవంబరు 26: భారత రాజ్యాంగం ప్రాధాన్యం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జిల్లా న్యాయాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కోర్టు హాలులో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారులు ప్రమాణం చేశారు. అనంతరం జిల్లా న్యాయవాది కారి రాజ్యాంగం గురించి వివరించారు. కార్యక్రమంలో న్యాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**విభిన్న ప్రతిభావంతులకు వీల్‌చైర్స్ అందజేత**

జిల్లా కోర్టు ఆవరణంలో 37మంది విభిన్న ప్రతిభావంతులకు వీల్‌చైర్స్ అందజేశారు. జిల్లా న్యాయాధికారి శ్రీనివాస్ చేతులమీదుగా వాటిని అందజేశారు. జిందాల్ సౌజన్యం, ఆర్డీటీ సహకారంతో న్యాయసేవాధికార సంస్థ భవనంలో వాటిని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, కార్మిక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రమాణం చేస్తున్న న్యాయాధికారులు

# రియల్.. ధమాల్..!

- భారీగా పడిపోయిన స్థిరాస్తి వ్యాపారం
- ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు
- గణనీయంగా తగ్గిపోయిన రిజిస్ట్రేషన్లు



తాడిపత్రి వద్ద భూమిని చదును చేసిన దృశ్యం

తాడిపత్రి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీగా పడిపోవడతో వ్యాపారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాడిపత్రి ప్రాంతంలో ఎన్నికల ముందు నుంచే రియల్‌ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం పట్టింది. అయితే ఎన్నికల అనంతరం పుంజుకుంటుందని వ్యాపారులు ఆశించారు. కానీ కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కూడా రియల్ వ్యాపారంలో ప్రగతి లేకపోవడంతో వ్యాపారులు డీలా పడ్డారు. అడ్వాన్స్‌తో వ్యాపారాలు ప్రారంభించిన కొందరు త్వరగా అమ్మి సొమ్ము చేసుకోవాలని చూశారు. కానీ వ్యాపారం భారీగా పడిపోవడంతో కొన్న స్థలాన్ని విడిచి పెట్టుకోలేక అప్పులు తెచ్చి వాటిని రిజిస్టర్లు చేయించుకుంటున్నారు. ఇప్పటికే రూ.2లక్షలు విలువ చేసే సెంటు ధర దాదాపు రూ.8లక్షల వరకు చేరింది. దీంతో వాటిని కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతుండటం, ప్లాట్లు అమ్ముడుకాకపోవడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ రియల్ వ్యాపారం చేస్తున్నారు. వీటిలో కొనేవారు, అమ్మేవారి కన్నా వ్యాపారులు, బ్రోకర్లే ఎక్కువకావడంతో రియల్ ఎస్టేట్ భారీగా పడిపోవడానికి ఒక కారణంగా చెబుతున్నారు. ఇప్పటికే కొందరు అడ్వాన్స్‌లు చెల్లించి పూర్తి మొత్తం చెల్లించలేక వదులుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయి.

**గతంలో 100 రిజిస్ట్రేషన్లు... ప్రస్తుతం 30లోపే..**

2015 నుంచి 2023వరకు ఉదయం 10గంటల నుంచి రాత్రి 8గంటల వరకు రిజిస్ట్రేషన్లు జరిగేవి. అప్పట్లో వ్యాపారాలు బాగా ఉండేవి. ప్రస్తుతం దాదాపు ఏడాది నుంచి రియల్‌ఎస్టేట్ పడిపోవడంతో రోజుకు 20నుంచి 30లోపే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అవికూడా గతంలో వ్యాపారంచేసి సమయం కోరుకున్నవి, ప్రస్తుతం పట్టణంలో అక్కడక్కడ అవసరాల నిమిత్తం తీసుకున్న వాటికి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలుస్తోంది.



నార్పల వద్ద వేసిన వెంచరు

**ఆర్థికంగా దెబ్బతిన్నాం: రమణ, రియల్టర్, తాడిపత్రి**



గత వైసీపీ ప్రభుత్వంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం స్తబ్ధుగా నడిచింది. కనీసం కూటమి ప్రభుత్వం వచ్చాక అయిన వ్యాపారం పుంజుకుంటుందని అనుకున్నా. కానీ ప్రభుత్వం ఏర్పడి ఆరునెలలు గడిచినా పెద్దగా మార్పు లేకపోవడంతో ఆర్థికంగా దెబ్బతిన్నా. భవిష్యత్తులో కూడా ఇలాగే రియల్‌ఎస్టేట్ ఉంటే మాత్రం ప్రత్యామ్నాయం చూసుకోక తప్పదు.

**ఎప్పుడూ ఇలా లేదు: నాయుడు, తాడిపత్రి**

15ఏళ్ల నుంచి రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా. ఎప్పుడూ ఇంత స్తబ్ధుగా లేదు. ఏడాది నుంచి మాత్రమే ఇలా ఉంది. అప్పులు తెచ్చి వ్యాపారం చేయాలంటే భయంగా ఉంది. వ్యాపారం సరిగా లేకపోవడంతో ఆదాయం తగ్గింది. నూతన ప్రభుత్వంలో కూడా వ్యాపారం పుంజుకోకపోవడం ఆశ్చర్యంగా ఉంది. భూముల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో వ్యాపారం బాగా తగ్గిందని అనుకుంటున్నా. పరిస్థితి ఇలాగే కొనసాగితే మాత్రం రియల్‌ఎస్టేట్ వ్యాపారం విడిచిపెట్టాల్సిందే.

## వెలవెలబోతున్న వెంచర్లు

నార్పల: మండలంలో స్థలాలు కొనేవారు లేక వెంచర్లు వెలవెలబోతున్నాయి. మండలంలో పరిశ్రమలు, జాతీయ రహదారులు లేకపోయిన కూడా రియల్ వ్యాపారం బాగా జరిగేది. వ్యవసాయ భూములను చదను చేసి వెంచర్లను ఏర్పాటు చేసుకుని, తక్కువ సమయంలోనే వాటిని విక్రయించి బాగా లాభాలు గడించేవారు. ఇలా కొందరు నెలలోనే రూ.కోటి వరకు సంపాదించిన సంఘటనలు ఉన్నాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగిన రోజుల్లో బ్రోకర్లే కోట్లకు పడగలెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయకపోవడం, రిజిస్ట్రేషన్ల ధరలు పెంచడం, వెంచర్లు వేసిన ప్రతిచోట కొందరు ప్రజాప్రతినిధులు వాటాలు కావాలని డిమాండ్ చేయడం తదితర సమస్యలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా దెబ్బతిందని వ్యాపారులు చర్చించుకుంటున్నారు. టీడీపీ హయాంలో అమరావతి హైవే వస్తుందని ప్రకటించడంతో బుక్కరాయసముద్రం మండలంలోని పలు గ్రామాలు, నార్పల మండలంలోని నడిమిదొడ్డి, గడ్డంనాగేపల్లి, బొమ్మలాట పల్లి, సంజీవపురం, తదితర గ్రామాల వద్ద వందల ఎకరాలను వ్యాపారస్థులు ముందుగానే కొనుగోలు చేశారు. అయితే వైసీపీ అధికారంలోకి రాగానే అమరావతి హైవేను రద్దు చేసింది. దీంతో వాటిని వ్యవసాయానికి వాడుకోలేక, తక్కువ ధరలకు అమ్మకోలేక అలాగే వదిలేశారు. మరికొంత మంది రియల్టర్లు ఎప్పుడూ వ్యాపారం పుంజుకుంటుందా అని ఎదురుచూస్తున్నారు.

**ఒకే రియల్టర్‌కు రూ.50 కోట్ల అప్పు**

నార్పలకు చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారికి మొదట్లో వ్యాపారం బాగా సాగడంతో కోట్లలో డబ్బులు సంపాదించాడు. ఈక్రమంలోనే ఈయన ఎక్కడపడితే అక్కడ భూములు కొనుగోలు చేశాడు. ప్రస్తుతం రియల్ వ్యాపారం పడిపోవడంతో ఆస్తులను అమ్ముకొని దాదాపు రూ.50కోట్లు అప్పులు చేసినట్లు సమాచారం. త్వరలోనే ఐపీ కూడా పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

## పింఛన్‌దారులకు శుభవార్త

- రెండు నెలలు తీసుకోకపోయినా.. మూడో నెలలో మొత్తం పింఛన్ మంజూరు



అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పింఛన్ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. పింఛన్ తీసుకోని లబ్ధిదారులకు మూడు నెలల వరకు బకాయిలు చెల్లించనున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవంబరు 1న పింఛన్ తీసుకోని లబ్ధిదారులకు బకాయిలతో పాటు డిసెంబరు పింఛన్ విడుదల చేయనున్నారు. ఒక నెల ఎవరైనా పింఛన్ తీసుకోకపోతే, 2వ నెల పింఛన్‌తో పాటు ముందు నెల బకాయి కూడా విడుదల చేస్తారు. పింఛన్‌దారుడు రెండో నెలలో కూడా పింఛన్ తీసుకోకపోతే రెండు నెలల బకాయిలు, మూడో నెల పింఛన్ మొత్తం కలిపి ఇస్తారు. అయితే మూడో నెల కూడా పింఛన్ తీసుకోకపోతే శాశ్వత వలసదారుగా పరిగణించి వారి పింఛన్ నిలిపివేస్తారు. శాశ్వత వలస పింఛన్‌దారులు రోల్‌బ్యాక్ కోసం పింఛన్ ఆగిపోయిన మూడునెలల వరకు కోరవచ్చు. రోల్‌బ్యాక్ పింఛన్ ఎలాంటి బకాయిలు లేకుండానే విడుదల చేస్తారు.

**భర్త మరణిస్తే వెంటనే భార్యకు వితంతు పింఛన్**

పింఛన్ పొందుతున్న భర్త మరణించిన కుటుంబాన్ని ఆదుకునేందుకు జీవిత భాగస్వామికి కుటుంబపోషణ కోసం వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తారు. పింఛన్ పొందుతూ నవంబరు 1న లేదా ఆ తరువాత భర్త మరణిస్తే భార్యకు డిసెంబరు 1 నుంచి పింఛన్ వస్తుంది. ప్రతినెలా పింఛన్ పంపిణీ పూర్తి అయిన తరువాత, మరణించిన పింఛన్ దారుడు పురుషుడు అయిఉండి రిమార్క్‌లో డెడ్ అని క్యాప్చర్ చేసినచో ఆ మరణించిన పింఛన్ దారుడి భార్య కు పింఛన్ వస్తుంది. భార్య తన భర్త డెత్ సర్టిఫికెట్, తన ఆధార్ నంబరు వంటి పత్రాలు అందజేయాల్సి ఉంటుంది.

**జిల్లాలో 2.84 లక్షల మందికి రూ.124. 86 కోట్లు**

డిసెంబరు 1వ తేదీ ఆదివారం కావడంతో ఈనెల 30నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ఉదయం 6గంటలకే గ్రామ-వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్‌దారులకు వారి ఇంటివద్దనే పంఛన్ అందజేయనున్నారు. డిసెంబరు నెలకు సంబంధించి జిల్లాలో 2,84,085మంది పింఛన్‌దారులకు రూ.124.86కోట్లు నిధులు మంజూరు చేశారు.

- ఈనెల 29న బ్యాంకుల నుంచి పింఛన్ పంపిణీ సొమ్మును సచివాలయ సిబ్బంది డ్రా చేసుకుంటారని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, డీఆర్‌డీఏ-వెలుగు పీడీ ఈశ్వరయ్య తెలిపారు. పింఛన్ పంపిణీ రెండు రోజులు నవంబరు 30న, డిసెంబరు 2న జరుగుతుందన్నారు. మొదటి రోజే పింఛన్‌దారులందరికీ పింఛన్ పంపిణీ పూర్తి చేస్తారని, సాంకేతిక కారణాలతో సమస్యలు వస్తే రెండో రోజు పూర్తి చేస్తారని వారు తెలిపారు.

## పంటనష్టం వివరాలు సిద్ధం

**ఏడు కరువు మండలాల్లో రూ.17.6 కోట్లకుపైగా నష్టం**

**రేపు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక**

అనంతపురం అర్బన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ఖరీఫ్‌లో కరువు మండలాల్లో పంటనష్టం వివరాల సేకరణ పూర్తయింది. జిల్లాలోని ఏడు కరువు మండలాల నుంచి జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి పంటనష్టం నివేదికలు మంగళవారం అందాయి. ఈనెల 14 నుంచి 19వతేదీ దాకా జిల్లాలో కరువు మండలాలైన నార్పల, అనంతపురం, విడపనకల్లు, యాడికి, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, రాప్తాడుల్లో రైతుల వారిగా పంటనష్టం వివరాలు సేకరించారు. ఈనెల 20 నుంచి 25 వరకు రైతు సేవా కేంద్రాల్లో పంటనష్టం వివరాలతో కూడిన జాబితా ప్రదర్శించడంతోపాటు అభ్యంతరాలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో రైతుల వారిగా పంటనష్టం వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి పంపారు. ఏడు మండలాల్లో 11499 మంది రైతులకు సంబంధించి 12901 హెక్టార్లల్లో రూ.17.60కోట్లకుపైగా వేరుశనగ, జొన్న, పత్తి, కొర్ర, పెసర పంట నష్టం జరిగినట్లు నివేదికలు పంపారు. మండలాల వారిగా పంట నష్టం వివరాలను క్రోడీకరించే పనిలో జిల్లా వ్యవసాయ అధికారులు నిమగ్నమయ్యారు. ఈనెల 28న సమగ్ర పంటనష్టం నివేదికలు ప్రభుత్వానికి పంపనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు.

## సీఎం పర్యటనకు స్థల పరిశీలన



హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

బొమ్మనహాళ్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 30న మండలంలోని నేమకల్లు గ్రామానికి పింఛన్ పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో సభావేదిక, హెలీప్యాడ్ కోసం మంగళవారం సాయంత్రం ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ జగదీష్, ఆర్డీఓ వసంతబాబు, డీఎస్పీ రవిబాబు, ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రసాద్‌రెడ్డి, డీఈ రవిశంకర్‌రెడ్డి పర్యటించారు. నేమకల్లు గ్రామంలోని హిర్దేహాళ్ రోడ్డులో హెలీప్యాడ్ కోసం స్థలాలను పరిశీలించారు. గ్రామంలో సభ స్థలాన్ని కూడా పరిశీలించారు.

# రోగం కుదిర్చేదెవరు..?

- ఏరియా ఆసుపత్రుల్లో వైద్యుల కొరత
- గంటల తరబడి క్యూలో రోగులు
- మౌలిక వసతులు కరువు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం



గుంతకల్లులో క్యూలో నిలబడిన రోగులు

గుంతకల్లు నెట్‌వర్క్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ పట్టణాల్లో ఉన్న ఏరియా ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలతో రోగులు ఇబ్బందులుపడుతున్నారు. గుంతకల్లు ఏరియా ఆసుపత్రిలో ఓపీ రోగులు తాగునీరు, బాత్‌రూం సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వైద్య సిబ్బంది కూడా బాత్‌రూములు లేక అవస్థ పడుతూ విధులను నిర్వర్తిస్తు న్నారు. క్యూలైన్, ఓపీ, ఫార్మసీ వద్ద తాగునీటి సౌకర్యం లేదు. ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉంది. ఈఎన్‌టీ వైద్యురాలు లాంగ్‌లీవ్‌లో వెళ్లారు. స్కిన్ డాక్టరు, ఓ గైనకాలజిస్టు కూడా లీవులో ఉన్నారు. తగినంత మంది వైద్యులు లేక రోగులు వైద్యం కోసం గంటల తరబడి వేచిచూశారు. రోగులను అదుపు చేసే సెక్యూరిటీ గార్డులు అసలు కనిపించడంలేదు. దీంతో రోగులు వాదులాడుకుం టూ, కొట్టుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆసుపత్రిలో రోగులను వారి బంధు వులే వీల్ చైర్‌లలో తీసుకెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. సిబ్బంది సహకరించలేదు. ఆసుపత్రి అత్యవసర ద్వారం ఎదుటే ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. అభ్యంతరం చెప్పాల్సిన సెక్యూరిటీ గార్డులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



గుత్తిలో మందుల కోసం బారులుతీరిన రోగులు

**గుత్తిలో ఆరుగురే దిక్కు**

గుత్తి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా వైద్యుల కొరత వేధిస్తోంది. రోజుకు 400లకు పైగా రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. ఆసుపత్రిలో 10మంది వైద్యులు ఉండాల్సి ఉండగా, ఆరుగురే విధులు నిర్వహిస్తున్నారు. చిన్నపిల్లల, కంటి వైద్యులు, జనరల్ సర్జన్, ఈఎన్‌టీ డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాల్సివస్తోంది. ఎక్స్‌రే తీసేందుకు రెగ్యులర్ టెక్నీషియన్ లేకపోవడంతో రోగులు ప్రైవేట్ కేంద్రాలకు వెళ్లి తీయించుకోవాల్సిన పరిస్థితి ఉంది. బీపీకి సంబంధించిన హెబ్‌లాల్-100 ఎంజీ టాబ్లెట్లు కొరత ఉండటంతో బయట కొనుక్కుంటున్నామని పలువురు గర్భవతులు తెలిపారు. ఆసుపత్రిలో ఇంటర్నల్ రోడ్లు సరిగాలేవు. డ్రెయిన్లు మురుగునీటితో నిండిపోవడంతో దుర్వాసన భరించలేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



ఉరవకొండ ఆసుపత్రిలో చిరిగిపోయిన పరుపు

**ఉరవకొండ ఆసుపత్రిలో చిరిగిన పరుపులు**

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రి అధ్వానంగా తయారైంది. ఆసుపత్రిలో సూపరింటెండెంట్ పర్యవేక్షణ కరువైంది. ఈ ఆసుపత్రికి రోజూ 300 నుంచి 400మంది దాకా రోగులు వస్తూ ఉంటారు. అలాగే 30మంది ఇన్‌పేషెంట్లు వస్తుంటారు. వార్డులోని పరుపులు చిరిగిపోయాయి. ఇన్‌పేషెంట్లకు దుప్పట్లు కూడా అందుబాటులో ఉంచడంలేదు. ఆసుపత్రికి వచ్చిన రోగులు చిరిగిపోయిన పరుపుల మీదే చికిత్స పొందుతున్నారు. అలాగే ఆసుపత్రిలో రెండో అంతస్తులో ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ పని చేయడం లేదు. రోగులు తాగునీటిని బయటనుంచి బాటిళ్లలో తెచ్చుకుంటున్నారు. వాటర్ ప్యూరిఫైర్ పనిచేయకుండాపోయి నెలలవుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు రోగులు, వారి కుటుంబీకులు విమర్శిస్తున్నారు.

## కార్మిక, కర్షక ప్రయోజనాలు పట్టవా..?

**సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు.. కలెక్టరేట్ ఎదుట ధర్నా**



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

అనంతపురం కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులు, కార్మికుల ప్రయోజనాలు పట్టవా..? అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, ఏఐటీయూసీలతోపాటు రైతు, కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని లలితకళా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన కలెక్టర్ వినోద్ కుమార్ కారును అడ్డుకుని నిరసన తెలిపారు. కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు మాట్లాడుతూ... దేశానికి అన్నం పెట్టేది రైతులు, సర్వ సంపదలు సృష్టించేది కార్మికులు అని పేర్కొన్నారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, ఏఐటీయూసీ నాయకులు రాజేష్‌గౌడ్, రాజారెడ్డి, కృష్ణుడు, చిరంజీవి, ఐఎఫ్‌టీయూ నాయకులు యేసురత్నం, సురేష్‌బాబు, ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆట్లాడించేవారేరీ ?

- స్కూళ్లలో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత
- క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు
- కుంటుపడుతున్న వ్యాయామ విద్య
- ఉమ్మడి జిల్లాకు మంజూరైన పోస్టులు 544, వర్కింగ్ పోస్టులు 400
- గత ప్రభుత్వంలో ఒక్కటీ భర్తీ చేయని వైనం


సత్యసాయి జిల్లా ముద్దిరెడ్డిపల్లిలో క్రీడా పోటీల్లో విద్యార్థులు (ఫైల్)

అనంతపురం విద్య, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): స్కూళ్లలో పీడీలు, పీఈటీలు లేక వ్యాయామ విద్య కుంటుపడుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏళ్ల తరబడి వ్యాయామ టీచర్ల కొరత వేధిస్తోంది. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎలాంటి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయలేదు. ఫలితంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సాధారణ విద్యతో పాటు వ్యాయామ విద్య నిర్వీర్య మయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. విద్యాశాఖ అధికారులు సమాచారం మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంజూరైన పోస్టులు 544 ఉండగా, 400 మంది పని చేస్తున్నారు. మరో 144 పీడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో చాలా స్కూళ్లలో విద్యార్థులకు క్రీడలు నేర్పించే వారే లేకుండాపోయారు.

### స్కూళ్లకు గ్రాంట్ ఇవ్వాలి

కేజీబీవీల్లో పీఈటీలతో ఉదయం 6 గంటల నుంచి 10గంటల వరకూ, సాయంత్రం 3.30 గంటల నుంచి 6.30 గంటల వరకూ పని చేయిస్తున్నారు. సాయంత్రం 6.30 గంటలకు పని ముగించుకుని ఇంటికెళ్లేందుకు రాత్రి అవుతోంది. మహిళా వ్యాయామ టీచర్లకు ఇబ్బంది లేకుండా ఉదయం 7 నుంచి 11 వరకు, సాయంత్రం 3 నుంచి 5.30 గంటల వరకూ వర్క్ సమయం మార్చాలని డిమాండ్ చేస్తున్నాం.

- అక్కులప్ప, జిల్లా అధ్యక్షుడు, ఏపీపీఈటీ అండ్ ఎస్ఏపీఈ యూనియన్

### వ్యాయామ టీచర్లపై పనిభారం

జిల్లాలో చాలా స్కూళ్లలో విద్యార్థులు ఎక్కువగా ఉండటం, పీడీ లేదా పీఈటీ ఒక్కరే ఉంటున్నారు. 600 మంది, 800 మంది విద్యార్థులున్న చోట కూడా ఒక్కరే పీడీ లేదా పీఈటీ ఉంటున్నారు. ఇలాంటి చోట క్రీడల బోధన తలకు మించిన భారంగా మారింది. దీంతో విద్యార్థులకు సక్రమంగా వివిధ క్రీడలు నేర్పించలేని పరిస్థితి నెలకొంది. స్కూళ్లలో విద్యార్థులకు కబడ్డీ, ఆర్చరీ, అథ్లెటిక్స్, చెస్, క్రికెట్, బాక్సింగ్, బాస్కెట్ బాల్, బేస్‌బాల్, హాకీ, రగ్బీ, సాఫ్ట్‌బాల్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, తైక్వాండో, క్యారమ్స్, త్రోబాల్, వాలీబాల్ వంటి సుమారు 53 రకాల క్రీడలపై తర్ఫీదు ఇవ్వాలి. ఆయా ప్రాంతాల్లో విద్యార్థుల ఆసక్తిని బట్టి శిక్షణ ఇవ్వడంతోపాటు, వారిని పోటీలకు సిద్ధం చేయించాలి. అయితే స్కూళ్లలో పీడీలు, పీఈటీల కొరత వల్ల విద్యార్థులకు సక్రమంగా ఏ క్రీడలను నేర్పించలేకపోతున్నారు. దీంతో విద్యార్థులు వారి ఉజ్వల భవిష్యత్తు నష్టపోతున్నారు.

### కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో మరింత ఇబ్బందులు

కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో వ్యాయామ టీచర్లు మరింత ఇబ్బంది పడుతున్నారు. కేజీబీవీల్లో పనిచేసే మహిళా వ్యాయామ టీచర్లను ఉదయమే వచ్చి, సాయంత్రం చీకటిపడ్డాక వెళ్లమని చెబుతున్నారు. దీంతో కొన్ని ప్రాంతాల్లో ఆయా టీచర్లపై ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకూ, సాయంత్రం 3 గంటల నుంచి 5.30 గంటల వరకూ సమయం కేటాయించాలని వారు కోరుతున్నారు. మోడల్ స్కూళ్లలో సైతం ఒక్క పీఈటీనే ఉంటున్నారు. సుమారు 600 మంది వరకూ విద్యార్థులు ఉండటం వల్ల పనిభారం అధికమవుతోందని, అదనంగా మరో వ్యాయామ టీచర్‌ను కేటాయించాలన్న డిమాండ్ ఉంది.

### డీఎస్సీలో పీడీ పోస్టులు భర్తీ చేయాలి

స్కూళ్లలో చదువుతోపాటు క్రీడలు కూడా అత్యంత కీలకం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 544 పీడీ పోస్టులు మంజూరైనా వందలాది స్కూళ్లలో పీడీలు కొరత ఉంది. చాలా స్కూళ్లలో పీడీ లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి.

-మొరార్జీ యాదవ్, స్కూల్‌గేమ్స్ సెక్రటరీ


గుమ్మఘట్టలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

### పాఠశాలకు పీడీలు కీలకం

పాఠశాలల్లో విద్య ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరం. పాఠశాల స్టాఫ్ అంతా విద్యాభివృద్ధికి తోడ్పడితే క్రీడల పట్ల పిల్లలకు ఆసక్తి పెంచేది పీడీ ఒక్కరే. విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ పాఠశాలను క్రమశిక్షణలో ఉంచగలుగుతారు.

- యశోధర, విద్యా కమిటీ చైర్‌పర్సన్, గుమ్మఘట్ట

### ఆటలు మరచిపోయాం



పాఠశాలలో రెండేళ్లగా పీడీ లేకపోవడంతో ఆటలు మరచిపోయాం. క్రీడల్లో ఆసక్తి ఉన్నప్పటికీ శిక్షణ ఇచ్చేవారు లేక దూరం అవుతున్నాం. మాకు పీడీ సార్ వచ్చేలా చూడాలి. ఆటలపై మాకు శిక్షణ ఇచ్చేలా చూస్తారని ఆశిస్తున్నాం.

- పల్లవి, విద్యార్థిని, గుమ్మఘట్ట

గుమ్మఘట్ట : మండల పరిధిలో 11 ఉన్నత పాఠశాలలు ఉండగా గత రెండేళ్లగా రెండు పాఠశాలల్లో మాత్రమే పీడీలు పని చేస్తున్నారు. మిగతా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవ డంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. మండలంలో ఉన్నత పాఠశా లల్లో 4266 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే కేవలం తాళ్లకెర పాఠశాలలో 371 మంది, నేత్రపల్లి పాఠశాలలో 531 మందికి మాత్రమే పీడీలు ఉన్నారు. ఈ పాఠశాల విద్యార్థులకు మాత్రమే వ్యాయామ విద్య అందుతోంది.

# కామెడీ వీరా..!

### కామెడీ షాపు పేరుతో యూట్యూబ్ చానల్

### నెటిజన్ల ఆదరణ పొందుతున్న ఆటోడ్రైవర్ వీరా


వీడియో చిత్రీకరణ

ఉరవకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన వీరాంజనేయులు అతడి మిత్ర బృందం చిన్న చిన్న పనులు చేసుకునే కార్మికులు. వారందరూ ఒక బృందంగా ఏర్పడి కామెడీ షాపు పేరుతో వీడియోలను తీస్తూ ఎంతో మంది నెటిజన్ల ఆదరణ పొందుతున్నారు. బృందంలోని సభ్యులకు సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేదు. కానీ సృజన ఉంది. కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లు, అధునాతమైన కెమెరాలు లేవు. కానీ ఏదో ఒకటి చేయాలనే తాపత్రయం ఉంది. అందుకే అందుబాటులో ఉన్న ఫోన్లతోనే, తమకు తెలిసిన పరిజ్ఞానంతోనే వీడియోలు తీస్తూ కామెడీషాపు చానల్‌తో దూసుకెళ్తున్నారు. వారు తీసిన వీడియోలు ఏపీ, తెలంగాణా, కర్ణాటకలో ని తెలుగువారి ఆదరణ పొందుతున్నాయి. హాస్యం ప్రధానంగా వీడియోలు రూపొందిస్తున్నారు. అప్పుడప్పుడు సందేశాత్మకంగా, సమకాలీన సమాజంలో జరిగే అంశాలు, సంఘటనలతో కూడా లఘుచిత్రాలు రూపొందిస్తూ వీక్షకులను అలరిస్తున్నారు. వారు రూపొందించిన వకీల్‌సాబ్, అఖండ, వ్యాట్సాప్ పే తదితర వీడియోలకు ప్రజలనుంచి మంచి ఆదరణ లభించింది.

పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ, తమ సృజనాత్మకతకు పదును పెడుతూ కొంతమంది యువత అనతి కాలంలోనే బాగా ఫేమస్ అవుతున్నారు. ఒక్కరిగానే కాకుండా తమ స్నేహితులతో కలిసి బృందంగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహిస్తూ గుర్తింపు పొందుతున్నారు. అలాంటి కోవకు చెందిన వారే ఉరవకొండకు చెందిన వీరాంజనేయులు ఉరఫ్ వీరా అతడి మిత్ర బృందం.

### కామెడీ షాపు పేరుతో యూట్యూబ్ చానల్ ప్రారంభం

ఉరవకొండకు చెందిన వీరాంజనేయులు ఆటో డ్రైవర్. ఆటోనే అతడి జీవనాధారం. డిగ్రీ వరకూ చదువుకున్నాడు. చిన్నప్పటి నుంచి సినిమాల పట్ల ఉన్న ఆసక్తితో యాక్టర్ కావాలనుకున్నాడు. ఈక్రమంలోనే ఎక్కడికో సుదూర ప్రాంతాలకు వెళ్లి, వాళ్లని, వీళ్లని ప్రాధేయపడేకంటే తనే సొంతంగా వీడియోలు రూపొందించి, ట్యాలెంట్ నిరూపించుకోవాలనుకున్నాడు. ఈక్రమంలోనే తన మిత్రులతో కలిసి 2016లో వీరు కామెడీ షాపు పేరుతో యూట్యూబ్ చానల్ ప్రారంభించాడు. తన మిత్రులైన మల్లికార్జున, ఆరిఫ్, ప్రదీప్, ఓబులపతి, నూర్‌బాషా, మల్లికార్జునతో కలిసి సందేశాత్మక, హాస్యాన్ని పంచే 400పైగా వీడియోలు తీశారు. వీటిని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు. వీటిని 30లక్షల మందికిపైగా చూశారు. తన లఘుచిత్రాలో నటించేవారంతా బారామసాల చేసేవారు, మెకానిక్, క్యాబ్‌డ్రైవర్, వంటమనిషి, భవననిర్మాణ కార్మికులు అని వీరాంజనేయులు పేర్కొన్నాడు.

### సినిమాల్లో నటించాలన్నదే ధ్యేయం: వీరా



సినిమాల్లో నటించాలన్నదే నా ధ్యేయం. ఇప్పటికే రాధ మాధవం అనే సినిమాలో విలన్ పక్కన కమేడియన్‌గా నటించా. చానల్ ప్రారంభంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. నెలకు ఆరు వీడియోలు తీస్తున్నాం. రూ.8వేల దాకా ఆదాయం వస్తోంది. మా వీడియోల ద్వారా పంచుతున్న హాస్యం చూసి గతంలో విమర్శించిన వారే ఇప్పుడు పొగుడుతుండటంతో ఎంతో సంతోషం కలుగుతోంది.

## న్యూస్‌బాక్స్


అలంకరణలో స్వామివారు

### నేమకల్లు అంజన్నకు వెన్న అలంకారం

బొమ్మనహాళ్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి మంగళవారం వెన్న అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం సందర్భంగా చివరి మంగళవారం స్వామివారికి విశేషపూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, నిర్మల్యవిసర్జన, విష్ణుపారాయణం, అష్టోత్తర పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించిన అనంతరం మహా మంగళహారతి ఇచ్చారు.

### రానున్న మూడు రోజులకు వర్ష సూచన

బుక్కరాయసముద్రం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో రానున్న మూడు రోజుల్లో వర్ష సూచన ఉన్నట్లు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం వాతావరణ శాస్త్రవేత్త గుత్తా నారాయణస్వామి తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో తుపానుగా మారిందన్నారు. ఈ ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో తేలిక పాటి నుంచి పలు చోట్ల ఓ మోస్తారు వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. పలు చోట్ల ఉరుములుతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందన్నారు.

### నేడు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాక

అనంతపురం విద్య, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ బుధవారం జిలాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విద్యాశాఖాధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో మండల విద్యాశాఖాధికారులతో కలెక్టర్‌తో కలసి సమావేశం నిర్వహించనున్నారు. ముఖ్యంగా అపార్, ఇతర అంశాలపై ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష నిర్వహించనున్నారు. దీనిపై డీఈఓ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ...ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటన ఉంటుందని స్పష్టం చేశారు.

# గోవిందా..! గోల్‌మాల్

### ఖాద్రీశుడి ఆలయానికి తలనీలాల టెండర్లలో తగ్గిన ఆదాయం

- గత ఏడాది రూ.1.77 కోట్లు...
- ప్రస్తుతం రూ.76లక్షలు తగ్గింపు
- టెండర్లు లేకుండానే మరో సంవత్సరం అప్పగింతకు ఆర్డర్లు
- గోల్‌మాల్ వ్యవహారం అంటూ భక్తుల ఆగ్రహం


కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం

కదిరి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఖాద్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తలనీలాల టెండర్లలో గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నా యి. సార్వత్రిక ఎన్నికల సమయంలో టెండర్లు జరగడంతోనే ఈ ఆరోపణలు ఎక్కువయ్యాయి. టెండర్లు అప్పగించిన విధానమే అనుమానాలకు తావిస్తోంది. గతంలో రూ.1.77కోట్లు పలికిన తలనీలాల టెండరును ఈఏడాది రూ.1.01 కోట్లకే అప్పగించడంపై తీవ్ర విమర్శలు వినవస్తున్నాయి. అదికూడా మరో సంవత్సరం అదే సంస్థకు ఇచ్చేలా దేవదాయ ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆలయ వర్గాలు చెబుతున్నారు. మొత్తం మీద ఈసంవత్సరం ఈటెండర్లు లేకుండా, వచ్చే సమయం అసలే టెండర్లు లేకుండా అదే సంస్థకు అప్పగించడం పట్ల అనేక అనుమానాలు కలుగుతున్నాయి. దీనిపైనే భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టెండర్ విధానాన్ని కూటమి ప్రభుత్వం పునః సమీక్షించాలని భక్తులు, హిందూధార్మిక సంస్థలు కోరుతున్నాయి.

### ఆలయానికి రూ. 76 లక్షలు నష్టం

తలనీలాల ఆలయ ఆదాయం ఈ ఏడాది బాగా తగ్గినట్లు అధికారులిచ్చిన గణాంకాలు చెబుతున్నాయి. 2023-24 సంవత్సరంలో రూ.1,77,00,211లకు టెండరు పలికింది. దీన్ని కేవీ ఎంటర్‌ప్రైజెస్ చాగలమర్రి వారు దక్కించుకున్నారు. వీరికి 10-1-2024వరకు గడువుండేది. గడువు ముగిసిన తరువాత ఆలయ అధికారులు 11-1-2024నుంచి 10-1-2025వరకు టెండర్లకు పిలిచారు. 8మార్లు ఈటెండర్లు పిలిచారు. ఎవరూ ముందుకు రాకపోవడంతో ఈ ఏడాది మే 9న బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలంలో తలనీలాలకుగాను దాదాపు రూ.76లక్షలు తగ్గించి రూ.1.01కోట్లకు దక్కించుకున్నారు. అది కూడా గతంలో వేలం పాడిన కేవీ ఎంటర్‌ప్రైజెస్‌కే తిరిగి అప్పగించారు. సాధారణంగా ఎన్ని నెలల గడిస్తే, అన్ని నెలలకే, గడిచిన నెలలు తీసేసి, మిగిలిన నెలకులకు మాత్రమే టెండర్లు పిలుస్తారు. ఇక్కడ మాత్రం ఈ ఏడాది జనవరి 11 నుంచి వచ్చే ఏడాది జనవరి 10 వరకు టెండర్లు పిలిచారు. ఇందులో మతలబు ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాదితో పాటు వచ్చే ఏడాదికి కూడా కేవీ ఎంటర్‌ప్రైజెస్‌కే టెండరు అప్పగించడంతో దాదాపు రూ.1.5కోట్లకు పైగా ఆలయం ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారా..?

తలనీలాల టెండర్ల వ్యవహారం పరిశీలిస్తే పెద్దఎత్తున గోల్‌మాల్ జరిగినట్లు అర్థమవుతుంది. ఈ-టెండర్లల్లో పాల్గొనని కేవీ ఎంటర్‌ప్రైజెస్ బహిరంగ టెండర్లలో మాత్రం పాల్గొంది. గతంలో రూ. 1.77కోట్లకు వేలం దక్కించుకున్న ఈసంస్థ, ఈసంవత్సరం రూ. కోటి ఒక్క వెయ్యికే వేలం దక్కించుకుంది. రూ.76 లక్షల తక్కువకు టెండర్ దక్కించుకోవడంతోనే గోల్‌మాల్ జరిగిందని అనుమానిస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తే 8మార్లు ఈ-టెండర్లు పెట్టినా ఎవరూ పాల్గొన్నలేదని అధికారులంటున్నారు. మరి బహిరంగ వేలంలో పాల్గొనే వారికి ఎందుకు తలనీలా రేటు తగ్గించి అప్పగించారో అర్థం కాని విషయం. ప్రతి సంవత్సరం ఆలయానికి భక్తుల రాకపెరిగిందే తప్ప తగ్గలేదు. టెండర్ విలువ మాత్రం తగ్గింది. కరోనా సమయంలో కూడా రూ.కోట్లు పలికిన తలనీలాలు ధర, ఇప్పుడు తగ్గడం వెనుక కమీషన్ల కక్కుర్తే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### వచ్చే ఏడాది టెండర్లు నిర్వహించాలి



ఈ ఏడాది తలనీలాలకు టెండర్లు నిర్వహించి, హెచ్చు పాట టెండర్ దారులకు అప్పగించారు. వచ్చే సంవత్సరం కూడా టెండర్లు లేకుండా అదే సంస్థకు అప్పగించడం ఏమిటి. వచ్చే సంవత్సరాలకు తలనీలా టెండర్ నిర్వహించి, స్వామివారి ఆదాయం పెంచాలి. గడిచిన టెండర్ విధానం పునఃసమీక్షించాలి.

- శరత్‌కుమార్‌రెడ్డి, బీజేపీ నాయకుడు

### విచారణ జరపాలి



గతంలో ఎక్కువ పలికిన తలనీలాల ధర ఈసంవత్సరం ఎలా తగ్గింది? ఈ- టెండర్లలో ముందుకురాని వేలం పాట దారులు, బహిరంగ వేలానికి ఎలా ముందుకొచ్చారు? ఈ టెండర్ వ్యవహారంలో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరిగింది. కూటమి ప్రభుత్వం దీనిపై విచారణ జరపాలి.

- హరిప్రసాద్, మంగళి మహాసభనాయకుడు

### టెండర్లు రాకపోవడంతోనే ధర తగ్గించాం

తలనీలాల టెండర్లకు 8మార్లు ఈ-టెండర్లు నిర్వహించాం. ఒక్కటికూడా దాఖలు కాలేదు. ఉన్నతాధికారుల అనుమతితో బహిరంగ వేలం నిర్వహించాం. అంతర్జాతీయంగా తలనీలాలకు ధర లేకపోవడంతో ఇక్కడ కూడా తగ్గించాం. ఒక సంవత్సరం పాటు టెండర్ వేయడం వలన ఆలయ అధికారులు పోగుచేసిన తలనీలాలు వారికే ఇచ్చాం. ఉన్నతాధికారుల ఆదేశం మేరకే వచ్చే సంవత్సరం కూడా టెండర్లు వారికే ఇచ్చేలా ఉత్తర్వులు ఇచ్చాం.

- ఈఓ శ్రీనివాసరెడ్డి

## బోగస్ పట్టా కేసులో వ్యక్తి అరెస్టు

- మాజీ ఎమ్మెల్యే అత్తార్, ఆర్ఐని నిందితులుగా చేర్చిన పోలీసులు

కదిరి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని సున్నపుగుట్ట తండాలో బోగస్ పట్టా కేసులో సోమ్లానాయక్‌ను మంగళవారం అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ నారాయణరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... సున్నపుగుట్టతండాలో బోగస్ పట్టాలు చేయించి ఇవ్వాలని సోమ్లానాయక్ నాటి ఆర్ఐ మున్వర్ బాషాను కోరాడు. దీంతో సోమ్లానాయక్‌ను ఆ ఆర్ఐ అప్పటి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా వద్దకు తీసుకెళ్లాడు. ఆ తరువాత బోగస్ పట్టాలు తయారుచేసి ఇచ్చేందుకు రూ.20 లక్షలు ఇవ్వాలని ఆర్ఐ డిమాండ్ చేశాడు. బేరమాడిన తరువాత రూ.11 లక్షలు ఇచ్చేందుకు వారు అంగీకరించారు. దీంతో ఆర్ఐ కొన్ని బోగస్ పట్టాలను తయారు చేసి సోమ్లానాయక్‌కు ఇచ్చాడు. అందులో కొంతమందికి పట్టాలు ఇచ్చారు. ఇంకా 39 పట్టాలను సోమ్లానాయక్ తన వద్దే పెట్టుకున్నాడు. పట్టణంలోని శివాలయం వీధిలో ఉంటున్న పీరునాయక్ 2018లో తనకు, తన చెల్లెలుకు పట్టా ఇప్పించాలని సోమ్లానాయక్‌ను కోరాడు. ఆ మేరకు మొదట రూ.50 వేలు ఇచ్చాడు. దీంతో సోమ్లానాయక్ వారికి పట్టాలు ఇప్పించాడు. మిగిలిన రూ.2.50 లక్షలు ఇవ్వకపోవడంతో సోమ్లానాయక్ ఆ పట్టాలు లాక్కుని దౌర్జన్యం చేశాడని పీరునాయక్ ఈనెల 22న పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు స్థానిక వైజంక్షన్ వద్ద మంగళవారం సోమ్లానాయక్‌ను అరెస్టు చేశారు. విచారించగా.. పై విషయాలు వెలుగుచూశాయి. సోమ్లానాయక్‌ను కోర్టు ముందు హాజరు పరచగా, రిమాండ్ విధించారు. ఈ కేసులో ఆర్ఐ మున్వర్, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాను కూడా నిందితులుగా చేర్చినట్లు సీఐ తెలిపారు.

## జిల్లా రగ్బీ బాలబాలికల జట్ల ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): జిల్లా రగ్బీ అండర్-12 బాల, బాలికల జట్లను ఎంపిక చేశారు. మంగళవారం ఎంపిక చేసిన జట్ల వివరాలను రగ్బీ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ సంపత్‌కుమార్ ప్రకటించారు. ఎంపికైన బాలుర జట్టులో...యువన్, రుద్రమనాయుడు, శివసాయి, మానస్, ప్రణీత్, అభిరామ్ చరణ్, జి హర్షవర్ధన్, బషీర్, సంతోష్ నాయక్, సూర్య, రేవంత్‌నాయక్, ఎస్ హర్షవర్ధన్‌లు ఉన్నారు. బాలికల జట్టులో...ఆద్య, గీష్మణి, చరిత, జ్ఞానదీపిక, గ్రేసీ, అమృత, సాహితి, సోనియా, భవ్యశ్రీ, యశ్విత, గౌతమి ఎంపికయ్యారు. ఎంపికైన జట్లు నెల్లూరు జిల్లా కావలిలో డిసెంబరు 1వతేదీ నుంచి రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ప్రాతినిథ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మురళీమోహన్, కోశాధికారి శ్రీనివాసరెడ్డి, ఆపరేషన్ డైరెక్టర్ రాజశేఖర్, కోచ్‌లు అలేఖ్య, లక్ష్మి, పీడీ కేశవమూర్తి, క్రీడాకారులు పాల్గొన్నారు.


ఎంపికైన జిల్లా రగ్బీ అండర్-12 బాలబాలికల జట్లు

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్‌బీఐ డీజీఎం దినేష్ గులాటి

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న సాంకేతికయుగంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల, డిజిటల్ మోసాలపై మరింత అప్రమత్తంగా ఉండాలని స్టేట్ ఆఫ్ ఇండియా కర్నూలు జోనల్ డిప్యూటి జనరల్ మేనేజర్ దినేష్ గులాటి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సాయినగర్ ఎస్‌బీఐ కార్యాలయంలో సైబర్‌క్రైం, కస్టమర్ సర్వీస్ కేర్‌పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్‌బీఐ డీజీఎం దినేష్ గులాటి మాట్లాడుతూ ప్రజలను ఎక్కడి నుంచో ఫ్రాడ్, ఫేక్ కాల్స్‌తో వలలో వేసుకుని బాధితుల ఖాతాల్లో నుంచి డబ్బులు నొక్కేస్తు న్న సైబర్ నేరగాళ్ళు, డిజిటల్ మోసగాళ్ళపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఖాతాదారులకు డిజిటల్ మోసాలను నిరో ధించడానికి, కస్టమర్ సర్వీస్‌లను మెరుగుపరిచేందు సైబర్‌భద్రతపై అవగాహన పెంచాలన్నారు. ఓ వైపు పట్టణాలు, నగరాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించిన సైబర్, డిజిటల్ మోసగాళ్లను కట్టడిచేసేందుకు ప్రజలలో అవగాహన, చైతన్యం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్యాంకర్లు, పోలీసులు, టెలికాం మొబైల్ సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతోనే సైబర్, డిజిటల్ మోసాలు, ఫేక్‌కాల్స్, ఫ్రాడ్స్‌ను అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రమేష్‌బాబు, ఏజీఎంలు చల్లా కోటిరెడ్డి, మేనేజర్లు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

కణేకల్లు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని బెణెకల్లు గ్రామంలో రామాంజి(38) అనే వ్యక్తి మంగళవారం ఉదయం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నాగమధు తెలిపారు. విడపనకల్లు మండలం కొట్టాలపల్లి గ్రామానికి చెందిన రామాంజి 15 ఏళ్ల క్రితం బెణెకల్లు గ్రామానికి చెందిన ఈరమ్మను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. కూలీ పని చేసుకుని జీవించే రామాంజి పుట్టింటికి వచ్చిన ఈరమ్మ కోసం సోమవారం రాత్రి గ్రామానికి వచ్చాడు. వారిద్దరి మధ్య చిన్నపాటి తగాదా జరగడంతో రామాంజి మంగళవారం తెల్లవారుజామున ఇంట్లోనే ఉరివేసుకుని మృతి చెందాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేబుల్ చోరీపై డీఎస్పీ ఆరా

యాడికి, నవంబరు26(ఆంధ్రజ్యోతి): మండలంలోని దైవాలమడుగు గ్రామంలో కేబుల్‌వైర్ల చోరీపై మంగళవారం తాడిపత్రి డీఎస్పీ రామకృష్ణుడు రైతులతో ఆరాతీశారు. కేబుల్‌వైర్లు చోరీ జరిగిన వ్యవసాయ బోరు బావులను ఆయన పరిశీలించారు. వరుసగా చోరీ జరిగిన సంఘటనలపై రైతులనుంచి వివరాలు సేకరించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ కేబుల్‌వైర్ల చోరీపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. రైతులు కూడా పోలీసు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. గ్రామస్థులు, పోలీసు సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక టీంలను ఏర్పాటుచేస్తున్నామని చోరీలను పూర్తిగా అరికడతామన్నారు. ఆయన వెంట సీఐ ఈరన్న ఉన్నారు.

పీఏబీఆర్‌లో పర్యాటక

# అభివృద్ధి ఏదీ...?

టికెట్ల కౌంటర్



## రూ.అరకోటి గంగపాలు

### వైసీపీ హయాంలో బోటింగ్ ఇంజన్ల తరలింపు



పీఏబీఆర్‌లో దెబ్బతిన్న బోటింగ్ సామగ్రి

కూడేరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్ద పర్యాటకంగా ఎలాంటి అభివృద్ధి జరగలేదు. రిజర్వాయర్‌లో పర్యాటకుల కోసం గత టీడీపీ ప్రభుత్వం రూ.54 లక్షలతో బోటింగ్ ఏర్పాటు చేసింది. వైసీపీ పాలనలో దానిని గాలికి వదిలేశారు. దీంతో బోటింగ్, పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన సామగ్రి పాడైపోయాయి. పీఏబీఆర్ డ్యాంలో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి 2017- 18 సంవత్సరంలో రూ. 54 లక్షల నిధుల మంజూరు చేసింది. డ్యాంలో నీరు ఉండడంతో అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుండటంతో రెండు ఇంజన్లతో బోటింగ్ ఏర్పాటు చేశారు. ఒకటిన్నర టీఎంసీ నీరు నిల్వ ఉంటే బోటింగ్ చేయడానికి అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. డ్యాం నీటిలో రాళ్లు అధికంగా ఉండటంతో రెండు టీఎంసీల నీరు నిల్వ ఉంటే తప్ప బోటింగ్ చేయడానికి సాధ్యం కాదని భావించిన అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించారు. దీంతో ఆలనాపాలన కరువై నేడు శిథిలావస్థకు చేరుకున్నాయి. పీఏబీఆర్ డ్యాంలో ప్రస్తుతం మూడు టీఎంసీల నీరు నిల్వ ఉండటంతో సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రభుత్వం స్పందించి డ్యాంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

**వైసీపీ అధికారంలోకి రాగానే....**

పీఏబీఆర్ డ్యాంలో గత టీడీపీ హయాంలో బోటింగ్ ఏర్పాటు చేయగా. వైసీపీ అధికారంలోకి రాగానే అధికారులు పట్టించుకోక పోవడంతో రూ. 54 లక్షలు గంగ పాలయ్యాయి. పీఏబీఆర్ డ్యాంను చూడటానికి సెలవు దినాలతోపాటు పండుగ సమయాల్లో వివిధ ప్రదేశాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. పర్యాటకులకు నీటిలో విహరించడానికి బోటింగ్‌కు ఏర్పాట్లు చేశారు. డ్యాంలో నీటి నిల్వ సక్రమంగా లేకపోవడం, అధికారులు పట్టించుకోకపోవడంతో అరకోటి నిధులు వృథా అయ్యాయి. 2022వ సంవత్సరంలో కడప జిల్లాకు ఆనుకొని ఉన్న చిత్రావతి, పార్నపల్లి డ్యాంలో బోటింగ్ ప్రారంభించడానికి అప్పటి సీఎం జగన్‌రెడ్డి వస్తుండటంతో పీఏబీఆర్ డ్యాంలో ఉన్న రెండు ఇంజన్లను తరలించారు. నేటికి బోటింగ్ ఇంజన్లు పీఏబీఆర్ డ్యాంకు తీసుకురాలేదు. దీంతో నీటిలో ఉన్న బోటింగ్ సామగ్రిని బయటకు తరలించారు.

**బోటింగ్ ఇంజన్లు తెప్పిస్తాం**

పీఏబీఆర్ డ్యాంలో ఉన్న రెండు బోటింగ్ ఇంజన్లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కడప జిల్లాకు తరలించారు. వాటిని తిరిగి తీసుకురావడానికి సంబంధిత అధికారులకు లేఖ రాశాం. డ్యాంలోనున్న బోటింగ్ యూనిట్‌కు సంబంధించిన సామగ్రి దెబ్బతినడంతో ప్రభుత్వానికి నివేదిక పంపాం. నిధుల విడుదల చేస్తే పర్యాటక అభివృద్ధి చేస్తాం.

-జయకుమార్, పర్యాటక శాఖ అధికారి

# వరుస చోరీలతో జనం బెంబేలు



పోలీసుల నిర్లక్ష్యం
కనిపించని రికవరీలు

ఫర్టిలైజర్స్ దుకాణంలో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం (ఫైల్)

ఉరవకొండ, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): వరుస చోరీలతో ఉరవకొండ పట్టణ వాసులు బెంబేలెత్తుతున్నారు. పట్టపగలే దర్జాగా చోరీలు చేస్తూ ఉడాయిస్తున్నారు. వరుస చోరీలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి. పోలీసుల నిర్లక్ష్యంతోనే వరుస చోరీలు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెలరోజుల వ్యవధిలోనే నాలుగుచోట్ల చోరీలు జరిగాయి. వాటిలో రెండు చోట్ల పట్టపగలే దొంగలు చోరీలకు పాల్పడ్డారు. ప్రధాన కూడళ్ల, నివాసగృహాలకు సీసీ కెమెరాలు ఉన్నా ఇప్పటి వరకూ దొంగలు పట్టుబడలేదు. ఎక్కువ మొత్తంలో డబ్బులు, నగలు పోగొట్టుకున్న వారు మాత్రమే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. చిన్నాచితక దొంగతనాలకు సంబంధించి కేసులు దాఖలు కావడం లేదు. దొంగలు రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళికలతో తాళం వేసిన ఇళ్లు, ఆలయాలు, షాపులను లక్ష్యంగా చేసుకుంటున్నారు.

- ఉరవకొండ మండలంలోని చిన్నముష్టూరు గ్రామంలో పట్టపగలే చోరీకి పాల్పడి రైతు చౌడమ్మ ఇంట్లో 10 తులాల బంగారం, రూ.60వేల నగదును ఎత్తుకెళ్లారు.
- పట్టణంలోని ఏటీఎం కేంద్రంలో కార్డును మార్చి ఓ వ్యక్తికి చెందిన రూ.79వేల నగదును దుండగుడు చోరీకి పాల్పడ్డాడు.
- ఈ నెల 20న పట్టణంలోని షిర్డీసాయిబాబా ఆలయంలో బాబా పంచలోహ విగ్రహం, వెండి పళ్లెం, గంటలు ఎత్తుకెళ్లారు.
- ఈ నెల 10న బాలాజీ టాకీస్ సమీపంలో మహదేవ్ ఫర్టిలైజర్స్ తాళాలు పగులగొట్టి రూ.70వేల నగదును చోరీ చేశారు. సీసీ ఫుటేజీల్లో చోరీకి పాల్పడిన దృశ్యాలు నమోదయ్యాయి.
- బూదగవి గ్రామంలో గతనెల ఆర్డీటీ కాలనీలోని ఓ ఇంటికి తాళాలు పగులగొట్టి చోరీ పాల్పడ్డారు. బీరువాను ధ్వంసం చేసి రూ.2లక్షల నగదు, 8 తులాల బంగారం ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఇప్పటి వరకూ నిందితులను పట్టుకున్న దాఖలాలు లేవు.

**రికవరీ ఏదీ..?**

ఉరవకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్నో చోరీలు జరిగినా రికవరీలు కనిపించడం లేదు. రాత్రి వేళల్లో గస్తీ కూడా చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చోరీలు జరిగినపుడు కేసులు నమోదు చేస్తున్నారే తప్పా.. రికవరీలపై దృష్టి సారించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీస్ అధికారులు చొరవ చూపి చోరీలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులును వివరణ కోరగా.. చోరీల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, గస్తీ కూడా పెంచుతున్నట్లు తెలిపారు.

## ఉచిత శిక్షణకు నేడు స్ర్కీనింగ్ పరీక్ష

అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): యూపీఎస్‌సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు చేసుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన అభ్యర్థులకు బుధవారం స్ర్కీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కుష్బూకొఠారీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు చేసుకున్న ఉమ్మడి అనంత జిల్లాకు చెందిన అభ్యర్థులు బుధవారం ఉదయం 10.30 గంటలలోపు అనంతపురం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో నిర్వహించే స్ర్కీనింగ్ పరీక్షకు హాజరుకావాలన్నారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకూ ఉంటుందన్నారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి విజయవాడలోని బీసీ భవన్‌లో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ : 08554-275575, సెల్ : 7799043773, 9704204905కు సంప్రదించాలన్నారు.

# ఆర్మీ క్యాంటిన్‌లో గొడవ

సంఘం పేరుతో కొందరు మాజీ సైనికుల హల్‌చల్

మేనేజర్‌పై దాడికి యత్నం



ఆర్మీ క్యాంటిన్‌లో గొడవ పడుతున్న మాజీ సైనికులు

అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ఆర్మీ క్యాంటిన్‌లో తాజాగా జరిగిన ఓ గొడవ వెలుగులోకి వచ్చింది. కొందరు మాజీ సైనికులు సంఘం ముసుగులో క్యాంటిన్‌కి వచ్చి హల్‌చల్ చేశారు. తాము అడిగిన మద్యం ఇవ్వాలంటూ రుబాబు చేయడంతో పాటు... ఆ క్యాంటిన్ మేనేజర్ మారుతీప్రసాద్‌పై దాడికి యత్నించారు. శనివారం ఉదయం 10 గంటల సమయంలో ఆర్డీటీ స్టేడియం ఎదురుగా ఉన్న ఆర్మీ క్యాంటిన్‌లోకి కొందరు మాజీ సైనికులు వచ్చి తాము అడిగిన మద్యం బాటిళ్లు ఇవ్వాలని మేనేజర్‌ను కోరారు. ఒక్కొక్కరికి ఒక కార్డు మీదే ఇస్తామని, అది కూడా సంబంధిత వ్యక్తి ఉంటేనే ఇస్తామని చెప్పారు. మద్యం బాటిళ్లు అమ్ముకుంటున్నావని, నీ కథ చూస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. కొడితే అడ్డు ఎవరొస్తారని మేనేజర్ మారుతీప్రసాద్‌పై బెదిరింపులకు దిగారు. క్యాంటిన్‌లో మాజీ సైనికులు ఉన్నారని... విధులకు ఆటంకం కలిగించొద్దని చెప్పినప్పటికీ వినిపించుకోలేదు. ఆర్మీ క్యాంటిన్‌కు నెలనెలా భారీ స్థాయిలో స్టాకు వస్తుంటుంది. తాజాగా జరిగిన గొడవతో మాజీ సైనికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీటన్నిటికి కారణం ఆర్మీ క్యాంటిన్‌కు పోలీసు భద్రత లేకపోవడమేనన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

**నాపై దాడికి యత్నించారు...**

శనివారం ఉదయం 10 గంటలకు మాజీ సైనికులు సుదర్శన్ రెడ్డి, నల్లపరెడ్డి క్యాంటిన్‌కు వచ్చారు. మాకు కావాల్సినవి ఇవ్వాలని అడిగారు. ఏం కావాలో తీసుకెళ్లండని చెప్పినా దుర్భాషలాడారు. నాపై దాడిచేసేందుకు యత్నించారు. క్యాంటిన్ మేనేజర్‌గా నా హుందాతనాన్ని కాపాడుకోవడం కోసం... మాజీ సైనికులు ఉన్నారు. గొడవ వద్దని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినిపించుకోలేదు. ప్రస్తుతం నేను కోసం బెంగళూరుకు వచ్చాను. వచ్చిన తరువాత పైస్థాయి అధికారులు, కలెక్టర్, ఎస్పీలకు జరిగిన ఘటనపై ఫిర్యాదు చేస్తాను. నాకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది.

- మారుతీప్రసాద్, మేనేజర్, ఆర్మీ క్యాంటిన్

# సీబీఐ పేరుతో బెదిరింపు కాల్

డబ్బు పంపాలని డిమాండ్

పోలీసులను ఆశ్రయించిన బాధితుడు



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న బాధితుడు రమేష్

గార్లదిన్నె, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): 'డ్రగ్స్ కేసులో మీ కుమారుడిని అరెస్టు చేశాం. డబ్బు పంపకపోతే ముంబయికి తీసుకెళతాం' అని సీబీఐ ఆఫీసర్ పేరుతో ఓ వ్యక్తికి ఫోన్ వచ్చింది. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. గార్లదిన్నె మండలం పెనకచెర్లడ్యాం గ్రామానికి చెందిన రమేష్ కూలీపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. రమేష్‌కు ఇద్దరు కుమారులు. పెద్దకుమారుడు యశ్వంత్‌ను కర్నూలులోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదివిస్తున్నారు. సోమవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో 923475202587 నెంబరు నుంచి ఫోన్ వచ్చింది. 'మేం సీబీఐ నుంచి మాట్లాడుతున్నాం.. మీ కుమారుడిని డ్రగ్స్ కేసులో అదుపులోకి తీసుకున్నాం. రూ. 20 వేలు మేం చెప్పిన నెంబరుకు ఫోన్‌పే ద్వారా డబ్బు పంపండి.. లేదంటే ముంబయికి తీసుకెళతాం' అంటూ హిందీలో బెదిరించారు. మీ కుమారుడిని చిత్రహింసలు పెడుతున్నామని, పిల్లలు ఏడ్చే ఏడుపులు శబ్దాన్ని వినిపించడంతో తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే కళాశాలకు ఫోన్ చేసి అక్కడి సిబ్బందితో తన కుమారుడి గురించి ఆరా తీశారు. దీంతో తమ కుమారుడు వసతి గృహంలోనే క్షేమంగా ఉన్నాడని తెలుసుకున్నారు. వారికి వచ్చిన ఫోన్ కాల్ విషయాన్ని పోలీసులకు తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్‌సేషన్‌లో ఎస్ఐ మహమ్మద్‌గౌస్‌బాషాకు ఫిర్యాదు చేశారు. బెదిరింపు కాల్‌పై విచారణ చేస్తామని ఎస్ఐ తెలిపారు. ఎవరైనా ఫోన్ చేసి డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తే భయపడకుండా తమను సంప్రదించాలని ఆయన సూచించారు.

## టమోటా కిలో రూ.36

అనంతపురం రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ. 36తో అమ్ముడు పోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మార్కెట్‌కు మంగళవారం 420 టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయ న్నారు. కిలో సరాసరి ధర రూ. 28, కనిష్ఠ ధర రూ. 20 పలికినట్లు ఆయన తెలిపారు.

## చీనీ టన్ను రూ.34వేలు

అనంతపురం రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం చీనీ కాయలు టన్ను గరిష్ఠంగా రూ.34వేలు పలికినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్ఠంగా రూ.12వేలు, సరాసరి రూ.22వేలతో అమ్ముడు పోయినట్లు తెలిపారు. మార్కెట్‌కు మొత్తం 42 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

# కనిపించని జోష్..!

మందకొడిగా టీడీపీ సభ్యత్వ నమోదు

లక్ష్యానికి ఆమడదూరం

నెల రోజులు గడుస్తున్నా అంతంతే

ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకూ 5.5 లక్షలే..

అత్యధికంగా కళ్యాణదుర్గంలో 77,670..

అత్యల్పంగా తాడిపత్రిలో 11,887 సభ్యత్వాలు



అనంతపురం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): క్రియాశీలక కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలు ఆ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారు. అధిష్ఠానం సైతం కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోంది. పార్టీ క్రియాశీలక సభ్యత్వంతో క్షేత్రస్థాయిలో ఆ పార్టీ మరింత బలాన్ని పెంచుకునే దిశగానే అడుగులు వేస్తోంది. అధికారంలో ఉండడంతో క్రియాశీలక సభ్యత్వంతో లక్షలాది మందిని పార్టీకి చేరువ చేసే దిశగా చర్యలు చేపట్టింది. ఇదివరకూ లేని విధంగా... సభ్యత్వ నమోదులో సరికొత్త పంథాను ఆ పార్టీ అధిష్ఠానం ఎంచుకుంది. సభ్యత్వ నమోదు రుసుం రూ. 100గా నిర్ణయించారు. కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గతంలో రూ. 2లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను తాజాగా చేపట్టిన సభ్యత్వ నమోదులో ఏకంగా రూ. 5లక్షలకు పెంచారు. ఇదిలా ఉండగా... ఉమ్మడి అనంత జిల్లాలో టీడీపీ సభ్యత్వ నమోదు మందకొడిగా సాగుతోందనడంలో సందేహం లేదు. అధికారంలో ఉన్న నేపథ్యంలో... సభ్యత్వ నమోదు అధిష్ఠానం అంచనాలకు మించి జరుగుతుందనే అభిప్రాయం ఉండేది. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించలేదు. మందకొడిగా సభ్యత్వ నమోదు జరుగుతోంది. గడిచిన 29 రోజుల్లో... ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో 5.5 లక్షల క్రియాశీలక సభ్యత్వాలు మాత్రమే నమోదయ్యాయి. దీన్నిబట్టి చూస్తే... సభ్యత్వ నమోదులో జోష్ కనిపించడం లేదన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

**లక్ష్యానికి ఆమడదూరంలో...**

తెలుగుదేశం పార్టీకి ఆయువు కార్యకర్తలే. ఈ నేపథ్యంలోనే ప్రతి నియోజకవర్గంలోనూ లక్ష క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయం. ఆ లెక్కన ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో... 14 లక్షలు క్రియాశీలక సభ్యత్వాలు నమోదవుతాయని పార్టీ అధిష్ఠానం యోచన. జిల్లాలో అధిష్ఠానం లక్ష్యానికి ఆమడదూరంలో ఆ ప్రక్రియ ఉంది. పార్టీ ముఖ్యుల సమావేశాల్లోనూ... సభ్యత్వ నమోదు కార్యక్రమ సభల్లోనూ... జిల్లాలో సభ్యత్వ నమోదులో మనమే ముందుండాలని ప్రతి నియోజకవర్గంలోనూ ఆ నియోజకవర్గ ముఖ్య నేతలు ద్వితీయ శ్రేణి నాయకత్వానికి దిశానిర్దేశం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఆ ఫలితాలు కనిపించడం లేదు. అత్యధిక నియోజకవర్గాల్లో అధిష్ఠానం అంచనాలో 50 శాతం సభ్యత్వాలు నమోదు కాకపోవడం గమనార్హం.

**ఉమ్మడి జిల్లాలో 5.5 లక్షలే..**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలున్నాయి. అనంతపురం పార్లమెంటు పరిధిలో 7, హిందూపురం పార్లమెంటు పరిధిలో మరో 7 నియోజకవర్గాలు ఉన్నాయి. అనంతపురం పార్లమెంటు పరిధిలో నియోజకవర్గాల వారీగా సభ్యత్వ నమోదు పరిశీలిస్తే.. కళ్యాణదుర్గం 77,670, గుంతకల్లు 42,010, అనంతపురం అర్బన్ 32,974, ఉరవకొండ 30,834, రాయదుర్గం 28,179, శింగనమల 19,579, తాడిపత్రి 11,887లో సభ్యత్వాలు నమోదయ్యాయి. హిందూపురం పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదును పరిశీలిస్తే.. మడకశిర 45,052, పెనుకొండ 41,699, పుట్టపర్తి 41,103, రాప్తాడు 39,640, కదిరి 35,845, ధర్మవరం 35,784, హిందూపురం 27,488 సభ్యత్వాలు నమోదయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5,05,744 సభ్యత్వాలు సోమవారం సాయంత్రం నాటికి నమోదయ్యాయి. ఇప్పటి వరకూ ఉమ్మడి జిల్లాలో సభ్యత్వ నమోదులో కళ్యాణదుర్గం నియోజకవర్గం 77,670 సభ్యత్వాలతో మొదటి స్థానంలో ఉండగా... తాడిపత్రి నియోజకవర్గం 11,579 సభ్యత్వాలతో ఆఖరి స్థానంలో నిలిచింది. శాశ్వత సభ్యత్వం తీసుకునే నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వ రుసుం కింద రూ. లక్షగా నిర్ణయించిన విషయం తెలిసిందే. పార్టీ శాశ్వత సభ్యత్వం కింద ఉమ్మడి జిల్లాలో 8 మాత్రమే నమోదయ్యాయి. అందులో.. కళ్యాణదుర్గం, శింగనమల, రాప్తాడు, కదిరి, ధర్మవరంలో ఒక్కొక్కరు, అనంతపురం అర్బన్‌లో ముగ్గురు శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు.

# విద్యార్థులను వేధిస్తే చర్యలు

ఎస్సీ సంక్షేమశాఖ డీడీ హెచ్చరిక

అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కళాశాలలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తే చర్యలు తప్పవని ఎస్సీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆయన జిల్లాలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఆయా కళాశాలలకు జమచేసే విధంగా జీవో ఎంఎస్ నెంబర్-87ను విడుదల జారీ చేసిందని తెలిపారు. అదే విధంగా పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ మంజూరు కాలేదన్న నెపంతో అర్హత కలిగిన విద్యార్థులకు హాల్ టికెట్లు మంజూరు చేయకపోవడం, పరీక్షలకు హాజరుకానివ్వకపోవడం, విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలను కళాశాలల యాజమాన్యాలు తమ ఆధీనంలో ఉంచుకుంటే కఠిన చర్యలు తీసుకునేవిధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని హెచ్చరించారు.

# సంక్షేమంపై కలెక్టర్ వరాల జల్లు

రెండో విడత భారీగా నిధులు విడుదల

34 వసతి గృహాలకు రూ. 6.12 కోట్లు

51 వసతి గృహాల్లో సీసీ కెమెరాలకు రూ. 13 లక్షలు



అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): సంక్షేమ వసతి గృహాలపై కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతిగృహాలను పరిశీలించి వాటి బాగుకోసం ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి నివేదికలు తెప్పించుకున్న విషయం విదితమే. అందులో భాగంగా మొదటి విడతలో సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని అత్యంత శిథిలావస్థలో ఉన్న 10 వసతి గృహాలు, ఒక గురుకుల పాఠశాలను ఎంపిక చేశారు. అందుకోసం ప్రభుత్వానికి నివేదికలు పంపి.. రూ. 1.35 కోట్లు విడుదల చేశారు. అనుకున్నట్లుగానే మూడు నెలల్లో ఆయా వసతి గృహాలకు మెరుగులు దిద్దారు. బీసీ వసతిగృహాలకు సంబంధించి మొదటి విడతలో 28 వసతి గృహాల మరమ్మతులు, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ. 3.67 కోట్లు విడుదల చేశారు. ఆయా వసతి గృహాల్లో పనులు కొనసాగుతున్నాయి. సాంఘిక సంక్షేమశాఖకు రెండో విడతలో భాగంగా కలెక్టర్ వినోద్‌కుమార్ వరాల జల్లు కురిపించారు. ఏకంగా 34 వసతి గృహాలను ఎంపిక చేసి.. వాటిలో మరమ్మతులు, మౌలిక వసతుల కల్పన కోసం రూ. 6.12 కోట్లు నిధులు విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 51 సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో ఒక్కో వసతి గృహానికి నాలుగు సీసీ కెమెరాల ఏర్పాటుకు అదనంగా మరో రూ. 13 లక్షలు కేటాయించారు. వసతిగృహాలపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుండటంతో విద్యార్థులు, సంక్షేమశాఖల అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కందిలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

బుక్కరాయసముద్రం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం వాతావరణ ప్రధాన శాస్త్రవేత్త విజయశంకర్‌బాబు, జిల్లా వ్యవసాయాధికారి మహేశ్వరమ్మ మంగలవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం కంది పంట శాఖీయ, పూత దశ నుంచి కాయ అభివృద్ధి దశలో ఉందన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులకు కందిలో మారుకా మచ్చల పురుగు, పచ్చ పురుగు ఉధృతి అధికంగా ఉందని తెలిపారు. రైతులు కందిలో పంటలో వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమామెక్టిన్ బెంజోయోట్, నోవాల్యూరాన్ 1.5 మి.లీ లేదా థాయోక్లోప్రిడ్, ఫ్లూబెండమైడ్ 1.25 మి.లీ లేదా క్లోరాన్ ట్రానిలిప్రోల్ 0.3 మి.లీ ఎమామెక్టిన్ బెంజోయోట్ 0.4 లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అదే విధంగా పత్తి పంటను గులాబీ రంగు పురుగు ఆశించిందని తెలిపారు. నష్ట పరిమితిని బట్టి ప్రొఫినోఫాస్ 2.0 మి.లీ లేదా క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ లేదా ఇండాక్సికార్బ్ 1.0 మి.లీ లేదా ఫ్లైనోసాడ్ 0.3 మి.లీ ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పురుగు ఆశించిన గుడ్డిపూలు, రాలిన పూత, పిందెలను సేకరించి నాశనం చేయాలని రైతులు కు సూచించారు.

# క్యాన్సర్ నిర్ధారణకు ప్రత్యేక ఓపీ



క్యాన్సర్ యూనిట్ ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్

అనంతపురం టౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో క్యాన్సర్ నిర్ధారణకు ప్రత్యేక ఓపీ ప్రారంభిస్తున్నట్లు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యాలరావు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో క్యాన్సర్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మంగళ, గురువారాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ఓపీ ఉంటుందన్నారు. రొమ్ము, నోటి, గర్భసంచి క్యాన్సర్ ప్రారంభదశలోనే గుర్తించి వ్యాధి తీవ్రతను బట్టి చికిత్స ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బధిరుల క్రికెట్ పోటీల్లో పలు జట్ల విజయం

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బధిరుల నేషనల్ అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ టీ-20 చాంపియన్‌షిప్ పోటీల్లో పలు జట్లు విజయం సాధించాయి. మంగళవారం స్థానిక ఆర్డీటీ స్టేడియంలో రెండో రోజు బధిరుల క్రికెట్ పోటీలు కొనసాగాయి. ఐదో మ్యాచ్‌లో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ జట్ల మధ్య జరగగా...నిర్ణీత 20 ఓవర్లలో ఢిల్లీ 7వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేసింది. ఇందులో యువరాజ్ 66 పరుగులు చేశాడు. అనంతరం బరిలోకి దిగిన ఉత్తరప్రదేశ్ 15.5 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. గజరాజ్‌స్వామి 60 పరుగులు చేశాడు. ఆరో మ్యాచ్‌లో మధ్యప్రదేశ్, హర్యాణా జట్లు తలపడగా...మధ్యప్రదేశ్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన హర్యాణా 19.4 ఓవర్లలో 8 వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఏడో మ్యాచ్‌లో ఒడిషా, ఆంధ్రప్రదేశ్ బరిలోకి దిగగా ఒడిశా 17.4 ఓవర్లలో 133 పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన ఆంధ్రప్రదేశ్ 8.5 ఓవర్లలో 42 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఒడిశా బౌలర్ నితీష్‌బెహరా 5వికెట్లు తీసి జట్టు విజయానికి కీలకంగా మారాడు. 8వ మ్యాచ్‌లో మహారాష్ట్ర, చత్తీస్‌ఘర్‌లు తలపడగా....మహారాష్ట్ర 15 ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 126 పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన చత్తీస్‌ఘర్ 13.5 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి 72 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. కార్యక్రమంలో బధిరుల క్రికెట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు సుమిత్‌జైన్, ఆర్డీటీ మేనేజర్ శ్రీదేవి, జిల్లా మేనేజర్ దేవరాజ్, బధిరుల క్రికెట్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ ఆడుతున్న బధిరులు

# రూరల్ కబడ్డీ లీగ్ విజేతలు ఆర్డీటీ, తాడిపత్రి జట్లు



బాలికల విజేత ఆర్డీటీ జట్టు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): రూరల్ కబడ్డీ లీగ్ విజేతలుగా ఆర్డీటీ, తాడిపత్రి జట్లు నిలిచాయి. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, ఆర్డీటీ, వివేకానంద స్పోర్ట్స్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అశోక్‌నగర్‌లోని డీఎస్ఏ ఇండోర్‌స్టేడియంలో రూరల్ కబడ్డీ లీగ్ పోటీలు నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి మొరార్జీయాదవ్ పోటీలను ప్రారంభించారు. ఇందులో బాలికల విభాగంలో ఆర్డీటీ, కూడేరు కేజీబీవీ, డీఎస్ఏ, కౌకుంట్ల జట్లు పాల్గొంటాయన్నారు. బాలుర విభాగంలో ఆర్డీటీ, డీఎస్ఏ, కౌకుంట్ల, తాడిపత్రి జట్లు ప్రాతినిధ్యం వహించాయి. హోరా హోరీగా సాగిన పోటీల్లో బాలుర విభాగంలో తాడిపత్రి జట్టు విజేతగా నిలవగా, ఆర్డీటీ జట్టు రన్నర్‌గా నిలిచింది. బాలికల విభాగంలో ఆర్డీటీ జట్టు విజయం సాధించగా, వివేకానంద క్లబ్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. అనంతరం విజేత జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రవికాంత్‌రమణ, చల్లా శ్రీనివాస్, శాప్ కబడ్డీ కోచ్ అనిల్‌కుమార్, వివేకానంద కబడ్డీ క్లబ్ సభ్యుడు కుమార్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఎస్కేయూ పీడీ శివానంద, పీడీలు అంజనాబాయి, సునీత, లక్ష్మీకుమారి, ప్రసన్నలక్ష్మి, ప్రత్యూష, కోచ్‌లు రామయ్య, నాగ నరసింహులు, పృథ్వీ పాల్గొన్నారు.

## సంక్షిప్తం

### ఘనంగా పెద్దమ్మ జాతర



అలంకరణలో పెద్దమ్మ దేవత విగ్రహం

రామగిరి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని పేరూరులో మంగళవారం పెద్దమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఇంటింటి నుంచి జ్యోతులు, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

### స్వామి నిజపాద స్పర్శదర్శనం

అనంతపురం కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాస ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం రామ్‌నగర్‌లోని రుక్మిణీపాండురంగస్వామి దేవాలయంలో నిజపాద స్పర్శదర్శన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విరివిగా హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భావసార్ క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు తిరుపతిరావు, ఆనంద్, ఆలయ కార్యవర్గం, భక్తులు పాల్గొన్నారు.

### కార్తీక వనభోజనం

నార్పల, నవంబరు26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సత్యసాయి భజన మండలి, సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వనభోజనం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఉసిరి చెట్టుకు పూజలుచేసి, కార్తీక దీపాలు వెలిగించారు. పూజారి శ్రీరాములు కార్తీక ఏకదశి, ద్వాదశి విశిష్టతను వివరించారు. ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చేశారు. భజన మండలి మండల కన్వీనర్ సిద్ధరమణ, సేవాదళ్ మండల సమన్వయకర్త లక్ష్మీనారాయణ, సభ్యులు శేషయ్య, శైలజ, రూపాశ్రీనారాయణమ్మ, అరుణ, సమరసత ధర్మ ప్రచారక్ నాగరాజు పాల్గొన్నారు.

### దీక్షధారులకు అన్నదానం

అనంతపురం కల్చరల్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసాన్ని పురస్కరించుకుని దీక్షధారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నదానం నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో దేవతల దీక్షధారులు దాదాపు 400 మందికి భిక్షను అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు హరినాథరెడ్డి, ఉపాధ్యక్షుడు నెట్టెం సూర్యనారాయణ, కార్యదర్శి ఎల్ఐసీ సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, వెంకటనారాయణ, గోళ్ల సుధాకర్‌నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

### అక్కడ మద్యం దుకాణం వద్దు

బుక్కరాయసముద్రం, నవంబరు26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గాంధీనగర్ ఆర్అండ్‌బీ స్థలంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తక్షణమే తొలిగించాలని గ్రామస్థులు కలెక్టర్, ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేశారు. రేకులకుంట గ్రామానికి చెందిన నారాయణమ్మ పేరుతో మద్యం దుకాణాన్ని రహదారి స్థలం నిర్మించిన అక్రమ కట్టడంలో ఏర్పాటు చేశారన్నారు. ఫెర్రర్ కాలనీలోని డోర్ నెం 8-34 భవనానికి లైసెన్స్ పొంది గాంధీనగర్‌లో ఎలా ఏర్పాటు చేస్తారంటూ ఆ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐని వివరణ కోరగా దీనిపై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### రెండు గ్రామాల్లో చోరీ

రామగిరి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రమైన రామగిరి, సుద్దకుంటపల్లి గ్రామాల్లో సోమవారం రాత్రి చోరీలు జరిగాయి. రామగిరిలో వెంకటస్వామికి చెందిన ఒక ఆవు, ఆరు మేకలు, కంచుకుంట వీరన్నకు చెందిన ఆవును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సుద్దకుంటపల్లికి చెందిన దుర్గమప్ప, ముత్యాలప్పకు చెందిన రెండు ఆవులను తోలుకెళ్లారు. మొత్తం రూ.2.50లక్షకు పైగా విలువ కలిగిన పశువులు, మేకలు చోరీ చేశారు. బాధితులు వీటిపై పోలీసులకు పిర్యాదుచేశారు. పోలీసులు విచారించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### కారు బోల్తా

చెన్నేకొత్తపల్లి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోన క్రాస్ సమీపంలో మంగళవారం కారు అదుపు తప్పి బోల్తాపడటంతో దంపతులకు స్వల్పగాయాలయ్యాయి. వీరన్నగౌడ తన భార్యతో కలిసి బెంగళూరు నుంచి కారులో బళ్లారికి వెళ్తున్నాడు. కోన సమీపంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి బోల్తాపడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఉన్న దంపతులను బయటకు తీశారు. వారికి స్వల్పగాయాలు కావడంతో పోలీసుల జీపులో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



బోల్తాపడిన కారు

# ప్రమాదం అయితే మాకేంటి..?

- పలు ఇళ్ల వద్ద ప్రమాదకరంగా చెట్లు
- తొలగింపునకు అనుమతుల జారీలో అటవీ అధికారుల జాప్యం

అనంతపురం న్యూటౌన్, నవంబరు26(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో వింత వైఖరి నెలకొంది. పాత భవనల వద్ద ప్రమాదకరంగా ఉన్న చెట్లను గానీ, నూతన భవన నిర్మాణాలకు అడ్డుగా ఉన్న చెట్లను గానీ తొలగించాలంటే నిబంధనల ప్రకారం అటవీశాఖ అధికారుల నుంచి ముందుగా అనుమతి పొందాలి. అనుమతి లేకుండా తొలగిస్తే తగిన రీతిలో అపరాధ రుసుం చెల్లించాలి. అయితే దీనితో పాటు అటవీశాఖ క్షేత్రస్థాయి సిబ్బందికి చేతులు తడపాల్సిందేనన్న విమర్శలు వినిపిస్తున్నా యి. అనుమతి లేకుండా చెట్లు తొలగిస్తూ పట్టుపడిన వారు, దాని నుంచి బయట పడటానికి అటవీశాఖ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిందేనన్న ప్రచారం జరుగుతోంది. అక్కడ సిబ్బందికి బేరం కుద రకపోతే ముప్పతిప్పలు పెడతారన్న ప్రచారం జరుగు తోంది. ఇలాంటి బాధితు కార్యాలయం చుట్టు తిరగ డం వారి వంతుగా మారింది. ముఖ్యంగా అనుమతి పొందాలంటే ఆన్‌లైన్ ద్వారా అటవీశాఖ ఖాతాకు తగిన రుసుము చెల్లించి, ఆ రసీదుతో దరఖాస్తును కార్యాలయంలోని సిబ్బందికి అందజేయాలి. దరఖాస్తు ను పరిశీలించిన అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు సిబ్బందికి ఆదేశాలు జారీ చే స్తారు. అనంతరం ఏ రెండు రోజులకో సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రమాద తీవ్రను బట్టి ఉన్నతాధి కారుల ఆమోదానికి నివేదిక పంపుతారు. ఇంతటితో క్షేత్రస్థాయి సిబ్బంది





పని అయిపోతుంది. అయితే అనుమతి ఇవ్వడానికి దరఖాస్తుదారుడికి చుక్కలు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే అక్కడ ప్రమాద పరిధిని బట్టి అంతవరకు కొమ్మలు కొట్టుకొనే వెసులుబాటు కల్పిస్తారు. కొందరు చెట్లను పూర్తిగా తొలగించేందుకు అనుమతి ఇవ్వాలని పట్టుబట్టేవారు ఉన్నారు. ఇక్కడ ముడుపుల బేరానికి తెరలేస్తుంది. బేరం కుదిరితే ఓకే.... లేదంటే కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేయాల్సిందేనన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిలాఉంటే మున్సిపాలిటీ స్థలంలో ఉన్న చెట్టు భవనం మీద పడి పూర్తి స్థాయిలో ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అటవీ అధికారులు మున్సిపల్ అధికారుల నుంచి అంగీకారపత్రం తెచ్చే వరకు అనుమతి ఇవ్వరు. ఇక మున్సిపల్ కార్యాలయంలో చెట్టు కొట్టడానికి మేమెందుకు అనుమతి ఇస్తామని అంటున్నారు. దీని గురించి అక్కడ పట్టిం చుకునేవారు లేరు. దీంతో ఈ రెండు కార్యాలయాల చుట్టూ బాధితులు తిరిగి తిరిగి వాళ్ల కాళ్లు అరగాల్సిందే తప్ప అనుమతి కష్టమన్న ప్రచారం జరుగుతోంది. జిల్లా కేంద్రం పరిధిలోని ఇంటి ఆవరణ, సమీపప్రాంతాల్లో మొక్క లు నాటేది ఎందుకు.. ఏదైనా సమస్య వచ్చినప్పుడు అధికారుల చుట్టూ తిరగడం ఎందుకు? అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాద తీవ్రతను బట్టి వీలైనంత త్వరగా అనుమతులు ఇచ్చేలా చూడాలని కోరుతున్నారు.

**ఎక్కువ శాతం క్షేత్రస్థాయికి వెళ్లాల్సి వస్తోంది**

దరఖాస్తులు స్వీకరించిన అనం తరం సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలి. అక్కడ ఇంటిపై చెట్టు ప్రభావం ఎంత అన్నది నివేదిక తయారు చేయాలి. అందుకు అనుగుణంగానే అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో సిబ్బంది ఎక్కువ శాతం క్షేత్ర స్థాయికి వె ళ్లాల్సి వస్తోంది. దీంతో అనుమతుల మంజూరులో కొంత ఆలస్యం అవుతోంది. ఇకపై ఆలస్యం కాకుండా వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేస్తాం. - శ్రీనివాసులు, ఎఫ్ఆర్ఓ

## విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

●టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి



పెరవలిలో పొలంలో మందును పిచికారీ చేసే డ్రోన్‌ను పరిశీలిస్తున్న ప్రభాకర్ చౌదరి

శింగనమల, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు... సాంకేతికను ఎలా ఉపయోగిం చుకోవాలో అయనకు బాగా తెలుసు... అందుకే పొలాల్లో మందులు పిచికారి చేసే డ్రోన్లను రైతులకు అందుబాటులోకి తెచ్చారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్రోన్స్ ద్వారా పంటలకు మందులు పిచికారి చేసే విధానంపై మండలంలోని పెరవలి గ్రామంలో వియోమిక్స్ కంపెనీ ప్రతినిధులు మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, టీడీపీ నాయకులు మారుతి నాయుడు, చిదానందనాయుడు, పుచ్చకాయ రాము ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ పొలాల్లో డ్రోన్లను ఉపయోగించడం ద్వారా సమయంతో పాటు ఖర్చులు, పురుగు మందులు ఆదా అవుతాయన్నారు. కంపెనీ ప్రతినిధులు దాదాపు వేయి మంది యవకులకు 15 రోజుల పాటు డ్రోన్ల ఆపరేషన్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, సాధిక్, నాగరాజు, దేవళ్ల మురళి, శంకర్‌నాయుడు, కంపెనీ ప్రతినిధి హనుమాన్, టెక్నీషియన్ వంశీ పాల్గొన్నారు.

### డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

అనంతపురం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మను ఆయన మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. డీలర్ల సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎస్‌బీఐ డీజీఎం

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు26 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న సాంకేతికయుగంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల, డిజిటల్ మోసాలపై మరింత అప్రమత్తంగా ఉండాలని స్టేట్ ఆఫ్ ఇండియా కర్నూలు జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటి పేర్కొన్నారు. స్థానిక సాయినగర్ ఎస్‌బీఐ కార్యాలయంలో మంగళవారం సైబర్‌క్రైం, కస్టమర్ సర్వీస్ కేర్‌పై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌బీఐ డీజీఎం దినేష్ గులాటి మాట్లాడుతూ సైబర్ నేరగా ళ్ల, డిజిటల్ మోసగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బ్యాంకర్లు, పోలీసులు, టెలికాం ముబైల్ సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతోనే సైబర్, డిజిటల్ మోసాలు, ఫేక్‌కాల్స్ ఫ్రాడ్స్‌ను అరికట్టవచ్చన్నారు. ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ రమేష్‌బాబు, ఏజీఎంలు చల్లా కోటిరెడ్డి, మేనేజర్లు, ఖాతాదారులు పాల్గొన్నారు.

### కొనసాగిన కేంద్ర బృందం పర్యటన

అనంతపురం న్యూటౌన్, నవంబరు26(ఆంధ్రజ్యోతి): జిల్లాలో జలజీవన్ మిషన్ పథకం అమలు తీరుపై పథకం కేంద్ర కమిటీ సభ్యులు జాలి కేశవన్, సురేష్ కుమార్ పర్యటన మంగళవారం కూడా కొనసాగింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. బుక్కరాయసముద్రం మండలంలోని వడియంపేటలో నిర్మాణం చేపట్టిన ఈఎల్ఎస్ఆర్‌ను ఎస్ఈ వీఏ, డీఈ శ్రీరాములు, సంబంధిత సిబ్బందితో కలిసి ఉదయం పరిశీలించారు. పథకం అమలు తీరుపై స్థానికులతో ఆరా తీశారు. అనంతరం డీఈ రాంభూపాల్ రెడ్డితో పాటు సంబంధిత సిబ్బందితో కలిసి తాడిపత్రి మండలంలోని చల్లావారిపల్లి, పెద్ద పప్పూరు మండలంలోని జోడిదర్మాపురం పంచాయతీ తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత నివేదికను కేంద్రానికి అందజేయనున్నారు.

### విజయవంతం చేయండి

అనంతపురం టౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ ఎయిడ్స్ డేని విజయవంతం చేయాలని జిల్లా ఎయిడ్స్, టీబీ నియంత్రణాధికారి డాక్టర్ అనుపమ తెలిపారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకుని జిల్లాలోని హైరిస్క్ గ్రూపు బాధితులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలను ప్రకటించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణకు ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలన్నారు. డిసెంబరు 1న నిర్వహించే వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమానికి కలెక్టర్ హాజరవుతారన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పాల్గొన్నారు.

## త్వరలో 10వేల ఇళ్లను పూర్తి చేస్తాం

● ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్



ప్రజల సమస్యల అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): అర్బన్ నియోజకవర్గంలో త్వరలో పదివేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక రెండో డివిజన్‌లోని వినాయక నగర్, భాగ్యనగర్‌లో మంగళవారం 'మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పాలక సంస్థ కమిషనర్ నాగరాజు, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఇళ్లు, డ్రైనేజీ, రేషన్ సమస్యలను స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో టిడ్కో ఇళ్ల కోసం డబ్బులు చెల్లించినా అతీగతీలేకుండా పోయిందని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. ఎమ్మెల్యే స్పందిస్తూ.. గత ఐదేళ్లలో ఒక్క ఇల్లు కూడా నిర్మించకుండా మాయ మాటలతో కాలయాపన చేశారన్నారు. ఐదేళ్ల క్రితం టీడీపీ హయాంలో ఇళ్ల నిర్మాణలు ఏ దశలో ఉన్నాయో.. అలాగే ఉండిపోయాయన్నారు. కేవలం రంగులు మార్చి హంగామా చేశారన్నారు. రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుర్రం నాగభూషణం, రాయల్ మురళీ, కుంచెపు వెంకటేష్, మున్వర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వండి

బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌కు బేడ, బుడగ జంగాల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. మీ ఇంటికి-మీఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. నాయకులు నారాయణస్వామి, రాంబాబు, అంజి, మల్లి, చిన్న మారెన్న, దస్తగిరి పాల్గొన్నారు.

### నేడు స్టాలిన్‌నగర్‌లో 'మీ ఇంటికి - మీ ఎమ్మెల్యే'

అనంతపురం రూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎ.నారాయణపురం పంచాయతీ పరిధిలోని స్టాలిన్ నగర్‌లో బుధవారం మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దివాకర్ తెలిపారు. ఉదయం 7గంటలకు నుంచి 9గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. తపోవనం, నారాయణపురంలో సీసీరోడ్ల ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టి రావచ్చునన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశంలో పాల్గొనాలని కోరారు.

### ఏపీ హోటల్ అసోసియేషన్ విరాళం



సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

అనంతపురం ప్రెస్‌క్లబ్, నవంబరు26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు ఆంధ్రప్రదేశ్ హోటల్ అసోసియేషన్ నాయకులు రూ.25 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలోని సీఎం చాంబర్‌లో చంద్రబాబును అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీ స్వామి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ మెట్ట నాగరాజు, సెక్రటరీ రఘువీర్‌షైన్, రాయలసీమ జోనల్ సెక్రటరీ రమణ, జిల్లా అధ్యక్షుడు రుచీస్ హోటల్ రమణ కలిశారు. సీఎం సహాయనిధికి రూ.25 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ..వారిని అభినందించి... మున్ముందు కూడా సేవా కార్యక్రమాల్లో పాల్పంచుకోవాలని తెలిపినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, టీడీపీ నాయకులు



క్యాంపు కార్యాలయంలో నివాలర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



జడ్పీలో ప్రతిజ్ఞ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, సీఈఓ తదితరులు

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**రాష్ట్రంలో ఐదేళ్ల తర్వాత అంబేడ్కర్ రాజ్యాంగం**

● ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్

రాష్ట్రంలో ఐదేళ్ల వైసీపీ అరాచక పాలన తర్వాత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అంబేడ్కర్ రాజ్యాంగం అమలవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జడ్పీ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు టీడీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టీడీపీ రాష్ట్ర నాయ కులు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, గంగారాం, నాయకులు సరిపూటి రమణ, కూచి హరి, పోతుల లక్ష్మీనరసింహులు, కృష్ణకుమార్, లక్ష్మీనరసింహ, నారాయణస్వామి యాదవ్, వన్నూరప్ప, మణికంఠబాబు, వెంకటేశ్వర రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

(ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు, గాంధీ రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీలోని సమావేశ మందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జడ్పీ సీఈఓ వెంకట సుబ్బయ్య డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గాంధీ చిత్రపటాలకు పూల మాల లు వేసి నివాలర్పించారు. రాజ్యాంగ దినోత్సవ విశిష్టతను





విజయనగర లా కాలేజీలో మాట్లాడుతున్న న్యాయాధికారి శివప్రసాద్

వివరించారు. రాజ్యంగ పీఠికను చదివి వినిపించడంతో పాటు, ఉద్యోగులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ ప్రసాద్‌బాబు, ఇతర అధికారులు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి ఏఆర్ ఏఎస్పీ ఇలియాజ్ బాషా పూల మాల వేసి నివాళులు అర్పించారు. మనం ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే రాజ్యాంగం గొప్పతనమేనన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో జేడీ ఉమామహేశ్వరమ్మ, టెక్నికల్ ఏఓలు వెంకటకుమార్, రాకేష్, ఇతర అధికారులు ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఉద్యాన శాఖలో జిల్లా ఉద్యాన అధికారి నరసింహారావు, హెచ్ఓ పల్లవి, ఇతర సిబ్బంది, ఏపీఎంఐపీ కార్యాలయంలో పీడీ రఘునాథ్‌రెడ్డి, సూపరింటెండెంట్ ప్రసాద్, పరిశ్రమల శాఖలో జీఎం శ్రీధర్, ఏడీ రాజశేఖర్‌రెడ్డి, సూపరింటెండెంట్ రామాంజి నమ్మ, ఐపీఓలు రవీంద్రనాథ్‌రెడ్డి, భువనేశ్వరి, నిషాంత్, కార్యాల య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అనంతపురం మండల ప్రజా పరిషత్ కా ర్యాలయంలో ఎంపీడీఓ దివాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డీఎల్‌డీఓ లలితాబాయి, ఎంఈఓ వెంకటస్వామి, ఎంపీపీ వరలక్ష్మి, జడ్పీటీసీ చంద్రకు మార్ హాజరై మాట్లాడారు. విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈలు ప్రసాద్, రవిశంకర్, డీఈఈలు రామకృష్ణ, శ్రీనివాసులు, గంగన్న తదితరులు హాజరై రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నా రు. అనంతపురం నగరపాలిక ఆవరణంలో మేయర్ మహమ్మద్ వసీం, కమిషనర్ నాగరాజు, డిప్యూటీ మేయర్లు కోగటం విజయ భాస్కర్‌రెడ్డి, సాహిత్యలు మహాత్మాగాంధీ, అంబేడ్కర్ చిత్రపటా లకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీఎస్పీ నియోజ కవర్గ అధ్యక్షుడు, అడ్వకేట్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో బీఎస్పీ నా యకులు, ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధికార ప్రతినిధి అక్కు లప్ప, ఎమ్మార్పీఎస్ నాయకుడు సామ్రాట్ మధు ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు నివాళులర్పించారు. అలాగే స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

**ప్రతిఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి**

● ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌవవించి, దేశ ఖ్యాతి ప్రపంచ పటంలో ఉన్నత స్థానంలో ఉండేందుకు పాటుపడాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎమ్మెల్యే మంగళవారం అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఛైర్మన్ అనంతరాముడు, వైస్ ఛైర్మన్ రమేష్‌బాబు, ప్రిన్సిపాల్ రామమూర్తి, హెచ్ఓడీ రాజేశ్వరి, ఎన్ఎస్ఎస్ పీఓ ఖాళీశ్ బాష పాల్గొన్నారు. ఎస్కేయూలో రెక్టార్ వెంకట నాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లిలో అందరివాడు ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవాలకు రామగిరి సీఐ శ్రీధర్, సీకేపల్లి ఎస్ఐ సత్యనారాయణ, సర్పంచ్ ధనుశ్రీ ముఖ్యఅతిథులు గా హాజరయ్యారు. అలాగే శింగనమల, నార్పల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి, రాప్తాడు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామగిరిలోని షిర్డీసాయి విద్యాని కేతన్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు.



అధికారులతో సమావేశమైన అహుడా చైర్మన్ టీసీ వరుణ్



ఆర్ట్స్ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



నగరపాలికలో....



విద్యుత్‌శాఖ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎస్ఈ తదితరులు

### రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశనుంచే రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని నెహ్రూ యువకేంద్రం, జిల్లా యువజన సంక్షేమశాఖ అధికారులు పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రం, ప్రగతిపథం యూత్ అసోసియేషన్, జిల్లా యువజన సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. రాజ్యాంగంపై నిర్వహించిన వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేశారు. పాలి టెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్రా రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్‌కు మార్, జిల్లా యువజన సంక్షేమశాఖ సూపరింటెండెంట్ సునీల్‌కుమార్ రెడ్డి, ఈసీఈ హెచ్ఓడి సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, రంగనాయకులు, జాతీయ యువ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చెక్కుల పంపిణీ

శింగనమల, నవంబరు26 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ సొమ్ము ను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని నలుగురికి మంజూరైన రూ.50,724 చెక్కులను ఆమె అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు.

### డ్యూటీలో చేరకుండానే సంతకాలు

అనంతపురం క్రైం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): జీతం కోసం ఓ ఇంజనీర్ పడే కక్కుర్తి నగరపాలికలో వెలుగు చూసింది. బదిలీపై వచ్చిన డీఈ శేఖర్ విధుల్లోకి తీసుకోలేదు. ఆయనేమో నేరుగా రిజిస్టర్ పుస్తకంలో సంతకాలు చేస్తూ వస్తున్నాడు. ఈ నిర్వాకం మంగళవారం వెలుగు చూసింది. డీఈ శేఖర్ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి పరిధిలోని డీపీహెచ్ఈఓ విభాగంలో డీఈగా పనిచేస్తున్నారు. గతంలో నగరపాలికలోనే డీఈగా పనిచేశారు. బదిలీపై అక్కడికెళ్లారు. వేతనం సైతం అక్కడి నుంచే తీసుకుంటున్నారు. ఈ నెల 13న ఇక్కడకు వచ్చారు. కానీ నగర కమిషనర్ నాగరాజు జాయిన్ చేసుకోలేదు. కానీ ఆయనేమో రోజూ వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్నారు. 13వ తేదీనే జాయిన్ అయినట్లు అందులో రాసి ఆ రోజు నుంచి రోజూ సంతకాలు చేస్తున్నారు. ఆయన పుట్టపర్తి నుంచే జీతాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధుల్లో చేరకుండా సంతకాలు ఎలా చేస్తున్నా రనే విమర్శలు వినిపిస్తు న్నాయి. విషయం వెలుగులోకి రావడంతో కమిషనర్.. డీఈకి మెమో ఇవ్వడానికి సిద్ధమైనట్లు సమాచారం.

## న్యూస్ బాక్స్

### ఆపద్బాంధవుడు చంద్రబాబు



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా వైద్యసాయం కోసం ఎదురుచూస్తున్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ సీఎం చంద్రబాబు ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆర్థికసాయాల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీచేశారు. ఏడుగురు లబ్ధిదారులకు రూ.4.85 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి గురించి అహర్నహం శ్రమిస్తూనే సంక్షేమంపై కూడా సమాన దృష్టిని సారించారన్నారు. ఆయన పడుతున్న కష్టాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. టీడీపీ నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు ఈశ్వర్, బండారు ఆనంద్, గుమ్మనూరు నారాయణ, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, తలారి మస్తానప్ప, ఉడదాల ప్రభాకర్ పాల్గొన్నారు.

### రైతుల జాబితా ప్రదర్శన

యాడికి, నవంబరు26(ఆంధ్రజ్యోతి): మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో రైతుల వివరాలను మంగళవారం రైతుసేవా కేంద్రాల వద్ద ప్రదర్శించినట్లు ఏఓ మహబూబ్‌బాషా తెలిపారు. మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సాధారణ వర్షపాతం కన్నా తక్కువగా కురవడం, దిగుబడులు ఆశాజనకంగా లేని కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిందన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న పంటలను గుర్తించి, రైతుల వివరాలను వారి పంటల, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలను నమోదు చేసుకొని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సామాజిక తనిఖీ కోసం ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు.

### రికార్డుల తనిఖీ

తాడిపత్రి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నందలపాడు సచివాలయాన్ని మంగళవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు తనిఖీచేశారు. ఏఎన్ఎం రికార్డులను తనిఖీచేశారు. ఆయన మాట్లాడుతూ వార్డుల్లో జ్వర బాధితులను గుర్తించి రక్తనమూనాలను సేకరించి హెల్త్‌సెంటర్‌కు పంపాలన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించాలన్నారు. దోమకాటుకు గురికాకుండా దోమతెరలను కట్టుకోవడం, డ్రైడే పాటించేలా చూడాలన్నారు.

### విద్యాభివృద్ధికి ఆర్డీటీ పెద్దపీట

బెళుగుప్ప, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి ఆర్డీటీ సంస్థ పెద్దపీట వేసిందని రీజనల్ డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. మంగళవారం ఆర్డీటీ తరపున కేజీబీవీకి రూ.25 వేలు విలువజేసే కంప్యూటర్, ప్రింటర్‌ను వితరణ చేశారు. పాఠశాలకు ఉచితంగా కంప్యూటర్ అందించడం అభినందనీయమని ఎంఈవో మల్లారెడ్డి అన్నారు. సురేంద్ర, చెన్నరాయుడు, నాగరత్నబాయి, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ అవినీతి అమెరికాకు పాకింది

● ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న అమిలినేని, లాయర్లు

కళ్యాణదుర్గం, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ చేసిన అవినీతి, అక్రమాలు అమెరికాకు పాకిందంటే ఆయన ఏ స్థాయిలో అవినీతికి పాల్పడ్డాడో అర్థం చేసుకోవచ్చని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు విమర్శించారు. మంగళవారం పట్టణంలోని ప్రజావేదిక వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వుండగా అదానీ నుంచి లంచం తీసుకున్నారంటే ఎంత దారుణమన్నారు. జగన్‌రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు జాబ్ క్యాలెండర్ అంటూ మాయమాటలు చెప్పి ఉద్యోగమేళా అంటూ యువతను మోసం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇక్కడున్న యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యమన్నారు. ఇరిగేషన్, ఆర్థిక మంత్రులతో సమన్వయం చేసుకుని బీటీపీ ప్రాజెక్టు పనులు పూర్తిచేసేందుకు ముందుకెళతామన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 17 మందికి రూ.7.10 లక్షలు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పట్టణంలోని ప్రజావేదిక వద్ద న్యాయవాదులతో కలసి ఎమ్మెల్యే క్షీరాభిషేకం చేశారు.

# డ్రైనేజీ పనులను అడ్డుకున్న కాలనీవాసులు

● ఇరువర్గాల ఘర్షణ ● పోలీసుల రంగప్రవేశం
● సద్దుమణిగిన వివాదం



డ్రైనేజీ నిర్మించరాదని రోడ్డుపై ధర్నా చేస్తున్న కాలనీవాసులు

విడపనకల్లు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): డ్రైనేజీ నిర్మాణం చేయవద్దని ఉప్పర కాలనీ వాసులు పనులను మంగళవారం అడ్డుకున్నారు. మండల కేంద్రంలోని సుంకులమ్మ గుడి ప్రాంతంలోని ఉప్పర కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, టీడీపీ నాయకులు హనుమంతు, రామాంజనేయులు మంగళవారం ప్రారంభించారు. ఎక్స్‌కవేటర్‌తో రోడ్డును చదును చేస్తూ డ్రైనేజీ పనులను చేపట్టారు. ఇంతలోనే కాలనీ వాసులు పనుల వద్దకు చేరుకుని అడ్డుకున్నారు. కాలనీలో డ్రైనేజీ వేయరాదని పై నుంచి వచ్చే నీటిని మా ఇళ్ల ముందర ఎలా పోనిస్తారంటూ అధికారులు, నాయకులును నిలదీశారు. పెద్దల కాలం నుంచి పైనున్న నీరు అటు వైపునే వెళ్లేవని, ఇప్పుడు ఎందుకు కిందకు తీసుకువస్తూన్నారని ప్రశ్నించారు. వర్కు ఆర్డర్ లేకుండా, ఏ నిధులు మంజూరు అయ్యాయో చెప్పకుండా, కాలనీ వాసుల అనుమతులు లేకుండా, ఇష్టం వచ్చినట్లు డ్రైనేజీలు వేసుకుంటూ వెళ్తామంటే ఒప్పుకునేది లేదన్నారు. డ్రైనేజీ వేయాలని ఓ వర్గం, వేయకూడదని మరో వర్గం ఘర్షణకు దిగాయి. విడపనకల్లు పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కొంతమంది కాలనీ వాసులు కుటుంబాలు వారిగా వచ్చి డ్రైనేజీ వేయకూడదని నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. జైలు కైనా వెళ్లేందుకు సిద్ధం కానీ డ్రైనేజి మాత్రం వేయనీయం అంటూ, మమ్మల్ని చంపి మా శవాలు మీద డ్రైనేజీలు వేసుకుంటూ వెళ్లండి అని బీష్మించుకుని కూర్చునారు. మూడు గంటల పాటు ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు ఇరువర్గాలను అదుపుచేసేందుకు శ్రమించారు. డ్రైనేజీ పనులను చేయించేందుకు మండల యంత్రాంగం కదిలివచ్చింది. ఎస్ఐ ఖాజాహుస్సేన్ కాలనీ వాసులతో చర్చించారు. ప్రభుత్వం చేపట్టే పనులను అడ్డుకుంటే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

### హనుమద్ వ్రతానికి పట్టువస్త్రాల అందజేత



స్వామి పూజలో పాల్గొన్న కసాపురం ఆలయ ధర్మకర్త, అధికారులు

గుంతకల్లుటౌన్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామ జాతీయ రహదారి పక్కన వెలసిన హనుమాన్ దేవాలయానికి కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం తరపున మొట్టమొదటిసారి పట్టువస్త్రాలను ఆలయ ధర్మకర్త కే సుగుణమ్మ, ఆలయ అధికారులు మంగళవారం అందజేశారు. వారు మాట్లాడుతూ హనుమద్ వ్రతం సందర్భంగా స్వామి వారికి పట్టువస్త్రాలను గురుస్వామికి అందజేశామన్నారు. వెల్దుర్తి గ్రామ ప్రజలు కసాపురం ఆలయ ఈఓ వాణికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ఏఈఓ ఓంకారం వెంకటేశ్వరుడు, ఆలయ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న అస్మిత్‌రెడ్డి

తాడిపత్రి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం రాత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి తనిఖీచేశారు. ఆసుపత్రిలో సమస్యలపై ఆరాతీశారు. ఆసుపత్రి నిర్మాణం పూర్తయినా సదుపాయాలు లేవన్నారు. ముఖ్యంగా ఏయే సమస్యలు ఉన్నాయని ఆరాతీశారు. విద్యుత్, డ్రైనేజీ, నీటి సమస్య, పరికరాలు, సిబ్బంది తదితర అంశాలు ఉన్నాయని ఆస్పత్రి అధికారులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వాటికి సరిపడా ఆర్థిక వనరులు ఇప్పటికే అందించామన్నారు. వాటిని ఎప్పటికి పూర్తి చేస్తారని కాంట్రాక్టర్‌ను కోరగా సంక్రాంతికిలోపు పూర్తి చేస్తామన్నారు. అవసరమైతే వైద్యశాఖమంత్రిని ఉన్నతాధికారులతో సంప్రదించి వందపడకల ఆసుపత్రికి పూర్తిగా వైద్యం అందేటట్లు చర్యలు చేపడతామన్నారు. నాయకులు అరవిందనారాయణరెడ్డి, సంజీవపురం పవన్, హరినాథ్‌రెడ్డి, లింగం కృష్ణయ్య, రంగనాథరెడ్డి, రాము, ఆసుపత్రి సూపరిండెంట్ డేవిడ్, సీఎస్ ఆర్ఎంఓ కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా యూటీఎఫ్ మహాసభలు

బొమ్మనహళ్, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవగిరి క్రాస్‌లో యూటీఎఫ్ మండల స్వర్ణోత్సవాల మహాసభలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు మాట్లాడుతూ మహాసభలు మండలంలో జరగడం హర్షణీయమన్నారు. యూటీఎఫ్ 1974లో ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 5, 6, 7, 8 తేదీలలో కాకినాడలో రాష్ట్ర స్థాయి స్వర్ణోత్సవాల మహాసభలను నిర్వహిస్తామన్నారు. నాగభూషణం, మల్లికార్జున, అంజనేయులు, కట్టే బసప్ప, వాణిశ్రీ పాల్గొన్నారు.

### కార్యవర్గం ఎన్నిక

విడపనకల్లు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఎస్సీ సెల్ మండల కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. మండలంలోని ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల అధ్యక్షుడిగా హావళిగి నాగేంద్రను, మండల కార్యదర్శిగా గడేకల్లు మారెప్పను ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా ఆర్ కొట్టాల రామాంజనేయులు, డొనేకల్లు విశ్వనాథ్, హావళిగి చక్రవర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు నాగేంద్ర మాట్లాడుతూ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో ఎస్సీ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యదర్శి మారెప్ప మాట్లాడుతూ ఎస్సీల సమస్యలు పరిష్కారానికి అందరికి అందుబాటులో ఉంటామన్నారు.

### హద్దులు చూపాలని వినతి

కుందుర్పి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): పట్టాలు ఇచ్చిన మేరకు హద్దులు చపాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు రైతులు విన్నవించారు. వారు మాట్లాడుతూ 2012లో అప్పటి ప్రభుత్వం ఏడవ విడత భూపంపిణీలో భాగంగా బసాపురం గ్రామానికి చెందిన 31 మంది రైతులకు పట్టాలను పంపిణీ చేసిందన్నారు. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందన్నారు. అధికారులు స్పందించి హద్దులు చూపించి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దుర్గప్ప, లింగప్ప, చంద్రప్ప, మారెప్ప పాల్గొన్నారు.

### సబ్సిడీతో విత్తన వేరుశనగ

కణేకల్లు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): బోరుబావుల కింద వేరుశనగ పంట సాగుచేసుకునేందుకు రైతులకు 40 శాతం సబ్సిడీతో ప్రభుత్వం విత్తన వేరుశనగ అందిస్తున్నట్లు ఏఓ శ్రావణ్‌కుమార్ తెలిపారు. వేరుశనగ క్వింటా ధర రూ.9600 కాగా 40 శాతం సబ్సిడీపోను రూ.5,760 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మండలానికి 150 క్వింటాళ్ల వేరుశనగ ప్రభుత్వం కేటాయించిందన్నారు. జక్కులవడికి, బెణెకల్లు గ్రామాలలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏఓ తెలిపారు. వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద ప్యాక్‌హౌస్, మల్టీక్రాప్ మిషన్ వంటి పథకాలకు గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రాయితీ ఉంటుందని వివరించారు.

### విశ్వేశ్వరస్వామికి రుద్రాభిషేకం

గుంతకల్లుటౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): నెట్టికంటి దేవాలయ అనుబంధంగా ఉన్న కాశీవిశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాసం ఏకాదశిని పురస్కరించుకుని రుద్రాభిషేకం నిర్వహించారు. అర్చకులు స్వామి వారికి రుద్రాభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈఓ వాణి, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

### లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

గుంతకల్లుటౌన్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కేంద్ర ప్రభుత్వం మార్చిందన్నారు. నిత్యావసర ధరలను నియంత్రించాలి, మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి, శ్రీరామిరెడ్డి సత్యసాయి కార్మికులను ప్రతినెలా వేతనాలు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకేనాగరాజు, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, నరసయ్య, జగ్గలిరమేష్, తిమ్మప్ప, మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

### ఎన్నికల నిర్వహణపై అవగాహన

శెట్టూరు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై వీఆర్వోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాగునీటి ఎన్నికలు ఎలా నిర్వహించాలి అన్న అంశంపై తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి సిబ్బందికి అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌కుమార్ రెడ్డి, ఏవో వాసుకి, ఇరిగేషన్ జేఈ మనోజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### 30న పింఛన్ల పంపిణీ

పుట్లూరు, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒకరోజు ముందుగానే 30వ తేదీన పంపిణీ చేయనున్నట్లు మంగళవారం ఎంపీడీఓ అలివేలమ్మ తెలిపారు. డిసెంబరు 1వతేది ఆదివారం కావడంతో ముందుగానే లబ్ధిదారులకు పింఛన్‌ను అందిస్తామని తెలిపారు.

### మరుగుదొడ్ల దినోత్సవంపై ర్యాలీ


గుమ్మఘట్ట, నవంబరు26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ సదాశివ విజయలక్ష్మి, టీడీపీ కన్వీనర్ తిరుమలప్ప, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రణీత, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు.

**కుందుర్పి:** మండల కేంద్రంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించారు. మరుగుదొడ్లు ప్రతి ఒక్కరికీ వుండాలని, వాటిని వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ నాగేంద్ర ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉమామహేశ్వర, అధ్యాపకులు పాల్గొన్నారు.

### 'ఒప్పందం మేరకే రాజీనామా కోరాం'

బెళుగుప్ప, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): గతంలో కుదుర్చుకున్న ఒప్పందం మేరకే ఎంపీపీ పెద్దన్నను రాజీనామా కోరినట్ల శ్రీరంగాపురం ఎంపీటీసీ వరలక్ష్మీ భర్త, వైసీపీ నాయకుడు శివలింగప్ప తెలిపారు. ఎంపీపీ పెద్దన్న ఉత్తుత్తి సస్పెండు ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించి మాట్లాడారు. మొదట రెండున్నరేళ్లు పెద్దన్న, అనంతరం రెండున్నరేళ్లు వరలక్ష్మీకి బాధ్యతలు అప్పజెప్పాలని రూ.వంద బాండ్ పేపరులో రుసుకున్నామన్నారు. దాని ప్రకారమే రాజీనామా చేయాలని కోరుతున్నామన్నారు. ఇదిలా వుండగా విశ్వేశ్వరరెడ్డి ఎంపీటీసీ భర్తకు ఆరోగ్యం సరిగా లేదు కావాలని మహిళ కొనసాగాలని చెప్పారని మండల సమావేశం ముగిసిన తరువాత నిర్ణయం మార్చుకున్నారని పెద్దన్న తెలిపారు.

### న్యాయవ్యవస్థ పట్ల చిత్తశుద్ధితో మెలగాలి



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న న్యాయాధికారులు

గుత్తి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో న్యాయవ్యవస్థ పట్ల చిత్తశుద్ధితో మెలగాలని ఆరో అదనపు జిల్లా న్యాయాధికారి శ్రీహరి, సీనియర్ సివిల్ న్యాయాధికారి కాశీవిశ్వనాథాచారి అన్నారు. స్థానిక కోర్టులో న్యాయదినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రజలు న్యాయవ్యవస్థపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్‌లు నరసింహారెడ్డి, మునెమ్మ, నీలావతి, ఏజీ పీ తిమ్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామశర్మ, ఉపాధ్యక్షుడు పీవీ రత్నం, న్యాయవాదులు గంగాధర్, మనోహర్‌బాబు, మహ్మద్‌రసూల్, ఇస్మాయిల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లో పాఠశాలలు, కళాశాలల్లో అంబేడ్కర్ విగ్రహానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కూడా పాల్గొన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి నేటికి 75 సంవత్సరాలు అయ్యిందని అన్నారు. రాజ్యాంగాన్ని రచించి దేశాభివృద్ధికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు.

-ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



గుంతకల్లులో ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్ఎం విజయ కుమార్



కంబదూరు: శారదా విద్యావిహార్ పాఠశాలలో...



గుత్తిలో టీడీపీ నాయకులు



కూడేరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద దళితుల నివాళి

### పేదరిక నిర్మూలనే లక్ష్యం: విప్ కాలవ



మాట్లాడుతున్న విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పేదరిక నిర్మూలన కోసం ఫోర్ పీల సూత్రాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ నాగరాజు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. విప్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంతే కాకుండా ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టణ పరిధిలో ఉన్న ప్రభుత్వ లేఅవుట్‌లలో అనర్హులను గుర్తించి, వారి స్థానంలో పేదలకు స్థలాలు ఇస్తామన్నారు. వెయ్యి మందికి తగ్గకుండా పట్టాలు ఇవ్వడానికి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. మున్సిపల్ స్థలాలు, రెవెన్యూ భూములు కబ్జా కాకుండా కాపాడుకుందామన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా దీనిని సీరియస్‌గా పరిగణించి పనిచేయాలన్నారు. అధికారులు బృందాలుగా విడిపోయి మున్సిపల్, రెవెన్యూ అధికారులు సమన్వయంగా లేఅవుట్‌లను సందర్శించాలన్నారు. కనీసం నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ఫోర్ పీ సూత్రంలో భాగస్వామ్యం కావాలన్నారు. మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

### వైద్య శిబిరానికి స్పందన

పామిడి, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. కంటి వైద్య నిపుణులు షోయేల్ రోగులను పరీక్షించారు. 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పామిడి లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది, లయన్స్ క్లబ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

### బకాయిలను చెల్లించాలి

తాడిపత్రి, నవంబరు26(ఆంధ్రజ్యోతి): ఇంటి, కొళాయిపన్నులను వెంటనే చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బకాయిలు పడ్డ పన్నులు రూ.3.50కోట్లు ఉందన్నారు. వాటిని త్వరగా వసూలు చేయాలని సూచించారు. ఇంత బకాయిలు పెండింగ్ పడడానికి మీ అలసత్వమే కారణమన్నారు. ఇప్పటినుంచైనా పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. చెల్లించని వారి కొళాయి కనెక్షన్‌ను తొలగించాలని ఆయన హెచ్చరించారు. కమిషనర్ శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రైం కార్నర్

### చికిత్స పొందుతూ యువకుడి మృతి

తాడిపత్రి, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటరెడ్డిపల్లి గ్రామసమీపంలో ఇటీవల జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడ్డ నారాయణరెడ్డి (23) బెంగళూరులో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. ఈనెల 16న తాడిపత్రి నుంచి వెంకటరెడ్డిపల్లి గ్రామానికి ద్విచక్రవాహనంలో సోదరి గీతావాణితో కలిసి నారాయణరెడ్డి బయలుదేరాడు. గ్రామసమీపంలోకి రాగానే నాపరాళ్ల ట్రాక్టర్ ఢీకొనడంతో గీతావాణి అక్కడికక్కడే మృతిచెందిన విషయం విదితమే. గాయపడ్డ నారాయణరెడ్డి బెంగళూరులో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. నారాయణరెడ్డి అవివాహితుడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

రాయదుర్గంరూరల్, నవంబరు 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని చదం రైల్వేగేటు సమీపం తోట వద్ద గుర్తు తెలియని శవం లభ్యమైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ బాలరాజు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి 5.3 అంగుళాల ఎత్తు ఉన్నాడని, 55 నుంచి 60 సంవత్సరాల ఉంటాయని తెలిపారు. ఆకుపచ్చ రంగు గళ్ల టువాలు వేసుకున్నట్లు తెలిపారు. బంధువులు చనిపోయిన వ్యక్తిని గుర్తించి సమాచారాన్ని అందించాలన్నారు. ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### బాల్య వివాహాలు వద్దు: సీఐ



మాట్లాడుతున్న సీఐ మనోహర్

గుంతకల్లు, నవంబరు 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువులు పూర్తిచేసి, కెరీర్‌ను నిర్మించుకోవడంపై దృష్టిపెట్టాలని, తల్లిదండ్రులు చెప్పినా బాల్య వివాహాలకు సిద్ధపడరాదని వన్‌టౌన్ సీఐ మనోహర్ సూచించారు. మంగళవారం పట్టణంలోని శ్రీశైలభ్రమరాంబికా బాలికల జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు సాధించి సొంత కాళ్లపై నిలబడి తల్లిదండ్రులకు అండగా నిలవాలన్నారు. టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీఎస్ కృష్ణారెడ్డి, కళాశాల డైరెక్టర్ సత్యం, ప్రిన్సిపాల్ వసుందరా దేవి, వెంకటేశులు పాల్గొన్నారు.